వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం19, మార్చి, 2023 16 పేజీలు

## ప్రమాదంలో పడిన గుండెకు సత్వర చికిత్స అవసరం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

# ఆయుష్మాన్‌తో ఆరోగ్యం



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకం కింద తెల్లరేషన్ కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) కలిగిన ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల వరకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు పొందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రం లోని ఆరోగ్యశ్రీ కింద రూ. 2 లక్షల వరకు వైద్య ఖర్చులు ఇచ్చేవారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ విలీనంతో మరో రూ. 3 లక్షల వరకు లాభం చేకూరనుంది. ఆహారభద్రతా కార్డు నెంబర్‌తో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తారు. ఆధార్ కార్డు, గతంలో రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ చెబితే ఓటిపి ద్వారా పొందుపర్చుతారు. ఏప్రిల్ నెలలో ఈ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేయను న్నారు. దేశంలో ఎక్కడైనా ఆయుష్మాన్ భారత్ సేవలు పొందవచ్చు.

**రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు**

**క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి**

**31 వరకు ఈ కేవైసీకి అవకాశం**




ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్య సేవలు పొందడానికి అనుకూలంగా పొందుపరిచారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికి వేర్వేరుగా కార్డులు అందజేస్తారు. దీంతో ఈ పథకం ద్వారా 1665 రకాల వ్యాధులకు చికిత్స చేయనున్నారు. ప్రధానంగా మోకాలు చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండె మార్పిడి, కాలేయ వ్యాధులతో పాటు చాలా రకాల వ్యాధులకు శస్త్ర చికిత్సలు చేసుకునే వీలు కల్పించారు. పిల్లల నుండి వృద్దుల వరకు ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు పొందేందుకు అర్హులు. ఈ నెల 31 వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రత్యేక కేంద్రం వద్ద ఆరోగ్య మిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. వ్యక్తి తప్పనిసరిగా శిబిరం వద్దకు వెళితే ఫోటో తీసుకుని 2లో..

## మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం



16లో..

**బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి**

**పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలి**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

భూపాలపల్లి, ప్రభాతవార్త

దేశాని విచ్ఛిన్నం చేస్తున్న మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కేంద్రంలో కొనసాగుతున్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన జన చైతన్య యాత్ర బహిరంగ సభకు పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు మద్దతు పలికారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



8లో..

**జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సమావేశంలో కలెక్టర్**

ప్రభుతవార్త ప్రతినిధి, జనగామ :

ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ డీసీపీ సీతారాం, సంబంధిత అధికారులు మెంబర్స్‌తో కలిసి నిర్వహించారు.

## కూతురుపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు



16లో..

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్**

భీమదేవరపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రికి తన కూతురుపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై లేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



ఎస్పీ శరత్ చంద్ర పవార్ 8లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త

క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసికోల్లాసానికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. శనివారం మహబూబాబాద్-తొర్రూరు సబ్‌డివిజన్ మహిళా సిబ్బందికి ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చరమగీతం పాడుదాం.. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుదాం..



కొత్తగూడ మార్చి 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన సబ్బండ వర్గాల ప్రజలు కవులు, కళాకారులు, యువకులు, విద్యార్థులు, మేధావులారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చరమగీతం పాడి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుదామని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి సీతక్క అన్నారు. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాదయాత్ర స్ఫూర్తిగా రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ యాత్రకు మద్దతుగా పల్లె పల్లెకు కాంగ్రెస్..ఇంటింటికి మీ సీతక్క అనే కార్యక్రమాన్ని శుక్రవారం గుంజేడు ముసలమ్మ దేవస్థానం నుండి ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం మైలారం తండాలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపించాలని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నూతన పథకాల గురించి కరపత్రాలను అందజేశారు. మైలారం, కిష్టాపురంలోని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1200 వందల మంది ప్రాణత్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో కెసిఆర్ 9 యేండ్ల పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమిలేదని, 69 యేండ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలఆకాంక్షలు నెరవేరాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే వచ్చిన తెలంగాణలో కుటుంబపాలన కొనసాగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో ఏ ఒక్క లక్ష్యాన్ని చేరుకోలేదని, దీంతో ప్రజలు నిస్పృహల్లో ఉన్నారని అన్నారు. అలాంటి ప్రజలకు ధైర్యం ఇచ్చి మేము అండగా ఉన్నామని చెప్పడానికే ఇంటింటికి వస్తున్నామన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు ఆత్మగౌరవం తెలంగాణలక్ష్యాలు కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు. దేశంలో గతప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేటు పరంచేస్తూ ఈ దేశాన్ని అదానీ మరియు అంబానీ చేతుల్లో పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 500 ఉన్న గ్యాస్ సిలిండర్ మోదీ మరియు కేసిఆర్‌ల వల్ల రూ.1200 అయిందని. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి ప్రజల నడ్డి విరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంతృత్వ పోకడలతో దేశాన్ని రాష్ట్రంను అప్పుల కుప్పలుగా మార్చడం జరిగిందని అన్నారు. ఆమె వెంట జెడ్పీటిసి పుల్సం పుష్పలత, ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, గంగారం ఎంపీపీ సువర్ణపాక సరోజనజెగ్గారావుచల్లా నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిళి, వజ్జ సారయ్య, సర్పంచ్ మల్లెల రణధీర్ గుమ్మడి సమ్మయ్య, వెల్దండి వేణు, గుగులోతు ఈర్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్‌తో ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలను నమోదు చేస్తారు. రాష్ట్రంలో ఎక్కడి నుండైనా నమోదు చేసుకోవచ్చు. దగ్గరలో ఉన్న ఆరోగ్య మిత్ర లేదా సిఎస్‌సీ కేంద్రాల్లో, ఆరోగ్యశ్రీ ఎం ప్యానెల్ ఉన్న ప్రతి ఒక్క ఆసుపత్రి వద్దకు రేషన్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు తీసుకెళ్లి చెబితే నమోదు చేస్తారు. వీటిపై అవగాహన లేకపోవడంతో ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.

## సీఎం వాగ్దానం.. ప్రత్యేక నిధులపై కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, మార్చి 18 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వాగ్దానం, ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టే పనుల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ప్రత్యేక అభివృద్ధి నిధులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వాగ్దానం, ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద జిల్లాకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అట్టి నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించి మంజూరులు పొందాలన్నారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీకి రూ. 30 కోట్లు, మేజర్ గ్రామ పంచాయతీలు కల్లూరు, తల్లాడ, పెద్దతండా, ఏదులాపురం, నేలకొండపల్లిలకు రూ. 10 కోట్ల చొప్పున విడుదలైన నిధులతో చేపట్టే పనులపై సమీక్షించారు. ప్రజలకు ఉపయుక్తంగా ఉండే పనులు చేపట్టాలన్నారు. సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇట్టి పనులతో ఆయా ప్రాంతాల్లో స్పష్టమైన మార్పు కనపడాలన్నారు. ఓపెన్ జిమ్ తదితర అన్ని సౌకర్యాలతో పార్కుల అభివృద్ధి, ఏబీసీ కేంద్రాల ఏర్పాటు, స్వీపింగ్ యంత్రాలు సమకూర్చుకోవడం చేయాలని, స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జెడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, సీపీవో శ్రీనివాస్, పీఆర్‌ఈఈలు చంద్రమౌళి, కె.వి.కె. శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ రంజిత్, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి గ్రీవెన్స్‌డే రద్దు

కొత్తగూడెం, మార్చి 18 - ప్రభాతవార్త:

ఈ నెల 20వ తేదీన సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం కార్యక్రమాలు నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్ని శాఖల అధికారులతో సమీక్షించనున్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి తెలిపారు. అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చేందుకు ఐడీవోసీ కార్యాలయానికి రావొద్దని తెలిపారు.

## బార్ ఎన్నికల సన్నాహాలు

కొత్తగూడెం లీగల్, మార్చి 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా అధ్యక్షుడిగా రమేష్ కుమార్ మక్కడ్, సంయుకత కార్యదర్శిగా కాసాని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రధాన ఎన్నికల అధికారి పలివెల సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 24న జరగనున్న ఎన్నికల సందర్భంగా ఉపాధ్యక్ష పదవికి ఐదుగురు ప్రధాన కార్యదర్శి పదవికి ముగ్గురు, కోశాధికారి పదవికి ముగ్గురు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి ముగ్గురు మహిళా ప్రతినిధి పదవికి ఇద్దరు, సాంస్కృతిక, క్రీడల కార్యదర్శి పదవికి ఇదనదరు బరిలో నిలివారని ఎన్నికల అధికారి తెలిపారు. సహాయ అధికారులుగా మెండు రాజమల్లు, అన్నపూర్ణ, పాల రాజశేఖర్‌లు ఉనార్నరు.

## పర్యటక ప్రాంతంగా రథం గుట్ట జలపాతం

-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18ః

పర్యటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యత ఇస్తుందని మణుగూరు రథం గుట్ట జలపాతం పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణు గూ రు అర్బన్ పార్కు సందర్శించి పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రథం గుట్ట జలపాతంతోపాటు అటవీ ప్రాంతాన్ని పర్య టకంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే అర్బన్ పార్కు నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయన్నారు. అన్ని రకాలుగా ఈ ప్రాంతాన్ని అహ్లాదకరంగా తయారు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## పోలీస్ అధికారులతో జిల్లా జడ్జి సమీక్ష

కొత్తగూడెం లీగల్, మార్చి 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రశేఖరప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం జిల్లా కోర్టు భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాల రెనోవేషన్ నరూతన కోర్టు భవనాల గురించి అదనపు కలెక్టర్‌తో, ఆర్అండ్‌బీ అధికారులను ఇన్నోవేషన్ పనులను నూతన కోర్టు భవనాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులతో వారెంట్లు పెండింగ్‌లు లేకుండా చూడాలని, వాటిని త్వరితగతిన అమలు పర్చాలని, కోర్టులలో చార్జిషీట్లు ఫైల్ చేసే విధానం పోలీస్ స్టేషన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం. శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కాసరగడ్డదీప, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎక్సైజ్ డీఎస్పీ కరంచంద్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మం, మార్చి 18 ప్రభాతవార్త:

జిల్లాలో జాతీయ రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడీఓసీలోని కలెక్టర్ చాంబర్‌లో జీఎం, టెక్నికల్, జాతీయ రహదారుల ప్రధాన కార్యాలయం, న్యూఢిల్లీ అంజయ్ భర్గోటితో కలిసి అధికారులతో జాతీయ రహదారుల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జీఎంతో నాగపూర్ టూ అమరావతి జాతీయ రహదారి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అమరిక మార్పు, ఖమ్మం టూ బోనకల్ రహదారిపై చర్యలకు తెలిపారు. జాతీయ రహదారుల అధికారులు, రోడ్లు, భవనాలశాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి తగిన పరిష్కారం చూపాలని జీఎం అన్నారు. రహదారుల విస్తరణకు భూసేకరణ ప్రక్రియ వేగం చేయాలని, భూ సేకరణకు అవార్డ్ పాస్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జాతీయ రహదారుల పీడీ దుర్గా ప్రసాద్, రోడ్లు, భవనాలశాఖ ఈఈ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, అధికారులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చకు వనమా సిద్ధమా

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



పాల్వంచ, మార్చి 18 - ప్రభాతవార్త:

ఎమ్మెల్యే నివసిస్తున్న పాల్వంచ పట్టణ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వనమా బహిరంగ చర్చకు సిద్ధమా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సవాల్ విసిరారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రశాంత్ కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాల్వంచ పట్టణంలో ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ముఖనయంగా తాగునీరు కోసం ప్రజలు అల్లాడుతున్నారని, అయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో 2020లో ప్రధాన రహదారికి శిలాఫలకం ఏర్పాటు చేసి శంకుస్థాపన చేసి రెండు సంవత్స రాలు గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభించలేకపోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. పాల్వంచ పట్టణంలోని ఏ ప్రాంతంలో నైనా బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యేను మీడియా సేమక్షంలో చర్చకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కోలా మల్లికా, కేతిని కుమారి, మర్లమ్మ, ఎర్రంశెట్టి రాజేశ్వరి, రమాదేవి, ముంతాజ్‌లు పాల్గొన్నారు.

# జోజిపేట గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం

## - చర్చి రజతోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త

జోజిపేటనారాయణతండా గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. జోజిపేటలో ఉన్నటువంటి పునీత జోజప్ప దేవాలయ 25వ రజతోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని చర్చి ఫాదర్‌ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామం వెంటనే అభివృద్ధిఫలాలు అందుకుంటుందన్నారు. ఇటీవలే గుడి నిర్మాణం చేపట్టామన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు త్వరలోనే మరిన్ని సీసీ రోడ్లు మంజూరి చేయిస్తామన్నారు. అంతేగాక గ్రామపంచాయితీకి పక్కా భవనం మంజూరి అయిందన్నారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అంతేగాక ఈ గ్రామ రైతులు పొలాల నీటిపై ఆధారపడి ఉన్నందున గోదావరి జలాలతో రెండు పంటలకు నీరందిస్తామన్నారు. ఇందుకు గ్రామస్తులు కలిసి కట్టుఉండలన్నారు. యేసు ప్రభు చూపిన మార్గం ఎంతో ఆదర్శనీయమన్నారు. శాంతి, ప్రేమ, దయ చూపుతూ సమాజ నిర్దేశకుడన్నారు. ఆయన చెప్పిన మార్గాన్ని అలవర్చుకొని దైవ చింతన అలవర్చుకోవాలన్నారు.

### సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం....

కాగా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దిని గ్రామ సర్పంచ్ అంద్ర విజయరాణి బాలజోజి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే చేతుల మీదుగా చర్చి ఫాదర్‌లను సన్మానించి వలువురు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, చర్చి ఫాదర్‌లు వరశెట్టి గోవశౌరి, గోర్లపాటి జోజి, తుమ్మ యాదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 18, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం విద్యార్థుల ప్రగతిపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థుల పాఠశాల నుండి ఇంటికి వచ్చిన వెంటనే చదువుపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చదువుకోవాలని తల్లిదండ్రులు చెప్పాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం పాఠ్యపుస్తకాలు ఉపకార వేతనం రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాసాని రవికుమార్, గణపతి, అశోక్, సుమలత, ఉపాధ్యాయులు దేవేందర్, ఎంఎ అజీజ్, కిష్టయ్య, మహేష్, సుశీల, జనార్ధన్, కరుణ, లీలావతి, వెంకయ్య, వీరభద్రయ్య, కుమార్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం పట్టివేత



నెక్కొండ, మార్చి 18, ప్రభాతవార్త

అక్రమంగా మధ్యప్రదేశ్ నుండి ట్రేన్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి తీసుకొని వచ్చిన అమ్ముతున్న మద్యంతో పాటు నేరస్తులను పట్టుకున్న సంఘటన నెక్కొండ రైల్వే స్టేషన్ చెంతనే నెలకొంది. వివరాల్లోకి వెళితే మహమ్మద్ మహబూబ్‌పాషా, మహ్మద్ రఫీ అనే తండ్రి కొడుకులు అక్రమంగా మద్యం రవాణా చేస్తూ విక్రయిస్తున్న తరుణంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ దాడులు నిర్వహించగా భారీ మొత్తంలో వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం బాటిల్లు స్వాధీనపరుచుకున్నట్లు, దీని విలువ 73305 రూపాయలు ఉంటుందని సీఐ హాతీరామ్ పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు



దుగ్గొండి, మార్చి 18, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు కర్నకంటి రాంమూర్తి అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవూరి పూజిత అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నందున విద్యార్థి తల్లిదండ్రులు రేవూరి జగన్మోహన్‌రెడ్డి- సుమలత దంపతులను శాలువాలతో పూలమాలతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నిర్మల, అంగన్‌వాడీ టీచర్ గ్రేస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి



చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త

రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకు వర్తక వ్యాపారస్తులు, గ్రామస్తులు సహకరించాలని గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య అన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ప్రధాన రహదారి విస్తరణకు ఇటీవలే ప్రభుత్వం నిధులు మంజూరి చేసిన విషయం తెలిసిందే. మండల కేంద్రంలో ఒక్క కిలో మీటర్ డబుల్ రోడ్డుకు గాను ఉప్పరపల్లి రహదారి నిర్మాణానికి వంద ఫీట్ల వెడల్పున రోడ్డును నిర్మించనున్నారు. అలాగే ఉప్పరపల్లి రహదారి 60 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కాగా రహదారి వెంట వర్తక వ్యాపారస్తులతో పలు నివాసాలకు అంతరాయం కలుగనుంది ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. పలువురి నుండి వచ్చిన సూచన, విన్నపం మేరకు ప్రధాన రహదారిని 80 ఫీట్ల వెడల్పుతో ఉప్పరపల్లి రహదారిని 40 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేయనున్నట్లు పేర్కొనగా వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు అంగీకరించారు. ఏదేమైనా రద్దీని తగ్గించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా భవిష్యత్ తరాలను ఉద్దేశించి రోడ్లను విస్తరిస్తున్నందున గ్రామస్తులు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, వార్డు సభ్యులు బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, గొడిశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు ఘన నివాళి



నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ కారుడు వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ అనారోగ్యంలో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి శనివారం స్థానిక గ్రంథాలయం ఆవరణలో సర్పంచ్ నానబోయిన రాజారాం, స్థానిక గ్రంథాలయ ఇన్‌చార్జి రాపాల లక్ష్మీనారాయణలు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకొని ముందు వరుసలో ఉన్న మహనీయుడు వినయ్ అని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్, వార్డు సభ్యులు పెంద్యాల మహేందర్, ఆకుల మధు, భాస్కర్, వేణు, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు సర్పంచ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



వేలేరు ప్రభాతవార్త మార్చి 18:

వ్యక్తిగత పనిపై హన్మకొండకు వెళ్లి తిరిగి వేలేరుకు వస్తుండగా బండతండ గ్రామం వద్దకు వాహనం అదుపు తప్పి బావిలో పడ్డ ఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండలంలోని బండ తండా సమీపంలో వేలేరు గ్రామ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో బైక్‌తో సహ పడ్డారు. సర్పంచ్ మాధవ రెడ్డికి ఈత రావడంతో వెంటనే బావిలో ఉన్న తాడును గట్టిగా పట్టుకుని అరవడంతో అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి తాడుసహాయంతో బయటకు తీసారు. వెంటనే 108కి సమాచారం ఇచ్చి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హన్మకొండ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు సన్నిహితులు తెలిపారు.


వార్త CLASSIFIEDS

RETAIL

★ COMMERCIAL SPACE for rent G.Floor 800Sft, F.Floor 1000 Sft, Pent House 1BHK. Suitable for Banks, Clinics, Office, Showrooms etc. at Station Ghanpur Main Road for details Contact 9391345177, 8309150992. (Ro.No.58432)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న సేవా వేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కాటారం వార్త



## గ్రామ దేవతల ప్రతిష్టాపనకు భూమి పూజ

మల్హర్‌రావు, మార్చి 18, (ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గ్రామ దేవతల విగ్రహల ప్రతిష్టాపన కొరకు పెద్ద తాడిచర్ల ప్రధాన కూడలి వద్ద వేద పండితులతో శనివారం భూమి పూజ నిర్వహించారు. త్వరలోనే బొడ్డాయి ప్రతిష్టాపన వేడుకలకు అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్



మల్హర్‌రావు, మార్చి 18, (ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన వేల్పుల సుమలత-సారయ్యల కుమార్తె సాయితీ-నాగేశ్వర్‌ల వివాహం శనివారం జరుగగా వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన సునీల్ రెడ్డి

మల్హర్‌రావు, మార్చి 18, (ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం హజరయ్యారు. నూతన వధూవరులు శ్రీవాణి శివకుమార్ గౌడ్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారివెంట బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, ఎంపిటీసీ ఉడుముల విజయా రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు సభావత్ నాగరాజు నాయక్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేషన్‌ను వినియోగించుకోవాలి

### -కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్

కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని ఈనెల 20నుండి ప్రారంభిస్తున్నట్లు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. కావున 2016కంటే ముందు ఆధార్ తీసుకున్న వారు వారి యొక్క ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కావున అప్డేట్ చేసుకునేటప్పుడు బ్యాంకు పాస్ బుక్ గానీ, ఓటర్ ఐడి కార్డును గానీ తీసుకొని గ్రామ పంచాయతీ కార్యాలయంకు రావలెని తెలియపరిచారు. అలాగే మేడిపల్లి, అంకుషాపూర్ గ్రామ పంచాయతీల వారు కూడా కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంకు వచ్చి ఆధార్ అప్డేట్ కొరకు రూ.50 చెల్లించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు విజయవంతం కావడానికి తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు.

## మనోహర్ రావును పరామర్శించిన విజ్జన్ రావు

రేగొండ, మార్చి 18, (ప్రభాతవార్త



బంజారాహిల్స్‌లోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీనీయర్ నాయకుడు భలేరావు మనోహర్ రావును శనివారం పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు పరామర్శించారు. అధైర్యపడొద్దని, అందరి ఆశీర్వాదంతో క్షేమంగా ఆసుపత్రి నుండి తిరిగి వస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మటికె సంతోష్, రేగొండ ఎంపిటీసీ మైస భిక్షపతి, మడతపల్లి సర్పంచ్ కుసుంబ రంజిత్ కుమార్, ఉపసర్పంచ్ రవీందర్, కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బైకాని సదానందం, సీనీయర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన యంపిడిఓ శంకర్

కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త



మండలంలంలోని చిదినేపల్లి, ప్రతాపగిరి గ్రామాలలో గల నర్సరీలను శనివారం కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. నర్సరీలలో మెలకెత్తని బ్యాగ్‌లలో లోకల్ సీడ్‌లను కానీ సూల మొక్కల కొమ్మలు మందార, గులాబి, మల్లె, గన్నేరు మొక్కలను కటింగ్ చేసి నాటాలని సూచించారు. అదేవిధంగా అటవీ మొక్కలు రావి, జువ్వి, వేప, కానుగ తదితర మొక్కలను లోకల్ సీడ్స్ పెట్టాలన్నారు. నర్సరీలలో గడ్డిని తొలగించి ప్రతి రోజు రెండు పూటలా నీటిని పట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపిఒ ఎన్.వెంకన్న, చిదినేపల్లి సర్పంచ్ అంతర్గాం రాజమౌళి, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, మల్లిఖార్జున్, వాచర్లు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్సీ బోర్డును రద్దు చేయాలి

### -ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు రుబీన్

మహాముత్తారం, మార్చి 18, (ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్సీ బోర్డును ప్రభుత్వం వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు రూబీన్ నాయక్ డిమాండ్ చేశారు. పేపర్ లీకులు చేసినటువంటి వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలన్నారు. నిరుద్యోగులు చెల్లించాల్సిన పరీక్ష ఫీజులను, కోచింగ్ తీసుకున్న వారి ఫీజులను తిరిగి వారి అకౌంట్లోకి ప్రభుత్వం జమ చేయాలని అన్నారు. మరలా జరిగే పరీక్షలకు ఎటువంటి ఫీజు తీసుకోవద్దని, లీకులపై సిబిఐ ఎంక్వాయిరీ చేయించాలని డిమాండ్ చేశారు.

## జి20 సదస్సులో పాల్గొన్న రైతు కన్వీనర్ పోటు తిరుపతి రెడ్డి

కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త



జి20 రైతు సదస్సులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీకి చెందిన ఔషధ, సుగంధ మొక్కల ఉత్తమ రైతు కన్వీనర్ పోటు తిరుపతి రెడ్డి పాల్గొన్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో ఎర్రచందనం, ఔషదం, సుగంధ ద్రవ్యాల అమ్మకం విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందిని మంత్రి నిరంజన్ రెడ్డికి పోటు తిరుపతి రెడ్డి వివరించారు. కాగా ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే అధికారులకు కొనుగోలు దారులను రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించినట్లు శనివారం తిరుపతి రెడ్డి ప్రకటనలో వెల్లడించారు.

## బైరి రంజిత్‌ను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

పర్వతగిరి, మార్చి 18, (ప్రభాతవార్త



పర్వతగిరి మండలం రోడ్డు ప్రమాదంలో గాయపడిన తన కారు డ్రైవర్ వడ్లకొండ గ్రామ నివాసి బైరి రంజిత్‌ను శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమ్మడగాని రాజుయాదవ్, మాజీ ఎంపిపి వల్లందాసు రంగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిమిళ్ల దుర్గారావు, బొంపల్లి స్వామిరావు, పార్టీ నాయకులు బైరి రంజిత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకి ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

భీమదేవరపల్లి (ప్రభాతవార్త మార్చి 18:

మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు నోముల భిక్షపతి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అంబీర్ కవితలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊసకోయిల కిషన్, మీసం మహేష్, మాట్ల మొగిలి, ప్రభాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలకు పరీక్ష ప్యాడ్లు వితరణ

ఎల్కతుర్తి (ప్రభాతవార్త మార్చి 18:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండర్ అధ్యక్షులు జగదీశ్వర్ పాఠశాల ప్రిన్సిపాల్ అనితా దేవి 45 మంది విద్యార్థులకు ప్యాడ్లను పంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మెమోరియల్ ట్రస్ట్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఓవర్‌లోడింగ్ ఫీడర్‌లను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఓవర్ లోడ్ ఫీడర్లను గుర్తించి, వాటిపై భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. శనివారం డైరెక్టర్లు బి. వెంకటేశ్వరావు, పి. గణపతి, పి.మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, భద్రాద్రి, కొత్తగూడెం, జిల్లాల ఏస్ఈలతో, డీఈలతో, ఎస్ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారు మాట్లాడుతూ రోడ్డు క్రాసింగ్‌లు ఉన్న లైన్లను మార్చాలన్నారు. రోడ్డు క్రాస్సింగ్‌లు ఉన్న లైన్లను మార్చాలన్నారు. తరుచుగా లైన్ల మేయింటేనెన్స్ చేయ్యాలన్నారు. 33/11 కేవి అంతరాయాలు తగ్గించాలన్నారు. గ్రామాల దత్తత తీసుకున్న వాటిలో అన్ని అంశాల ప్రకారం సమస్యలను తీర్చాలన్నారు.




విద్యుత్ బకాయిలు ఉన్న యెడల సర్వీసులను తాత్కాళికంగా నిలిపివేయాలన్నారు. విధిగా హెడ్ క్వార్టర్స్ లో ఉండాలన్నారు. వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలన్నారు. విద్యుత్ చైర్యం చేసిన వారికై కేసులు బుక్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు సీజీయంలు, ఎస్ఈలు, డీఈలు, ఎస్ఏవోలు, డీఈ(ఐటీ) తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పాదయాత్ర సభకు తరలి రావాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



విభజన సమయం లో కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 25న చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం హనుమకొండ జిల్లా బీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సామూహిక నిధి సేకరణ కార్యక్రమాన్ని తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ప్రారంభం కానున్న సిపిఐ పాదయాత్ర ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని, ఈ సందర్భంగా పలు చోట్ల సభలు నిర్వహించడం జరుగుతుందని, ఏప్రిల్ ఐదున హనుమకొండ హయగ్రీవచారి మైదానములో భారీ బహిరంగ సభతో పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధ్యాన కార్యదర్శి మంచాల రమాదేవి, సిపిఐ నాయకులు మంచాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్ వాసుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి వీలైనంత త్వరగా నిధులు మంజూరు, అపార్ట్మెంట్ వాసుల సమస్యలపై పురపాలక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అరవింద్ కుమార్‌కి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అందించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 23వ తేదిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించనున్నా సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని అలాగే అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌ని కోరారు. వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# గ్రూప్ I ఎగ్జామ్స్ రద్దు కాదు..

**-అవినీతి,అక్రమాలతో తెలంగాణ ప్రజలను పీడిస్తున్న కల్వకుంట్ల కుటుంబ పాలనను రద్దు చేయాలి**

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

అవినీతి,అక్రమాలతో తెలంగాణ పీడిస్తున్న కల్వకుంట్ల కుటుంబ పాలనను రద్దు చయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు.టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీకి సంబంధించిన వారిని వెంటనే శిక్షించానలి,నష్టపోయిన విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని పోరాడుతున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ని,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అరెస్టులను నిరసిస్తూ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి నాయకులు,కార్యకర్తలు అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించి అక్కడి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి




కలెక్టర్ కార్యాలయంనీ ముట్టడించారు.కలెక్టరేట్ వద్ద పోలీసులు బిజెపి నాయకులను అడ్డుకోవడంతో తోపులాట జరిగి ఉద్రిక్తంగా మారింది.అనంతరం పోలీసులు బిజెపి నేతలు రావు పద్మనీ,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావునీ మరియు ఇతర నేతలను అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ 1 ఎగ్జామ్స్ రద్దు కాదని..అవినీతి,అక్రమాలతో తెలంగాణ ప్రజలను పీడిస్తున్న కల్వకుంట్ల కుటుంబ పాలనను రద్దు చేయాలని వారు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేతగాని నిర్లక్ష్య వైఖరితో పరీక్ష పత్రాల లీకేసీలో లక్షలాది మంది నిరుద్యోగుల భవిష్యత్ మళ్ళీ మొదటికి వచ్చింది.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం చేతగాకనే కేసీఆర్ ప్రభుత్వం కొత్త డ్రామాకే తెరలేపింది.టీఎస్సీఎస్సీ ఆఫీస్ బోర్డుకు ఉన్న విలువ లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలకు లేదా? నిరుద్యోగుల జీవితాలను నిర్ణయించే ప్రశ్న పత్రాల పట్ల అంత నిర్లక్ష్యమా..? వేలాది రూపాయాలను ఖర్చు పెట్టి సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్లలో మగ్గుతున్న నిరుద్యోగులకు పరీక్షలు నిర్వహించలేని మీ చేతగాని తనంతో ఏం సమాధానం చెబుతారన్నారు.క్వశ్చన్ పేపర్ల లీకేసీలో తెరవెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలను,అధికారులను కఠినంగా శిక్షించాలి.ఈ యొక్క సంఘటనపై హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని,పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థికి రూ.1 లక్ష నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బిజెపి నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్ గురుమూర్తి శివకువ8ూర్, గుజ్జ సత్యనారాయణ, కాచం గురుప్రసాద్, జిల్లాకు చెందిన రాష్ట్ర మరియు జిల్లా నేతలు దేశీని సదానందంగౌడ్, ఆర్‌పి జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, కుమారస్వామి, విజయ్ చందర్ రెడ్డి, కిషన్, అశోక్ రెడ్డి, రాజన్, మేఘనాథ్, కార్పొరేటర్ రవినాయక్, కౌన్సిలర్లు భద్రయ్య, సర్పంచ్ గురిజాల శ్రీరం రెడ్డి, జిల్లా పదాధికారులు, మండల,డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ దేశపతికి చీఫ్‌విప్ శుభాకాంక్షలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హైదరాబాద్ ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేశపతి శ్రీనివాస్‌ని ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌శాస్కర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడైన దేశపతి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యోమంలో చేసిన మేథోపరమైన కృషి వల్ల రాష్ట్ర సాధన అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయనను తన ఓఎస్‌డీగా నియమించుకున్నారని, ముఖ్యమంత్రి ప్రసంగాలను జనరంజకంగా తీర్చిదిద్దడంలో దేశపతి పాత్ర ఎంతో కీలకమైనదని, ఎమ్మెల్సీగా ఇప్పుడు చట్ట సభల్లో ఆయన వాణి బలంగా వినిపిస్తున్నారని నమ్మకం ఉందని, ఇది ఒక ఉద్యమకారుడికి దక్కిన గొప్ప గౌరవం అంటూ దేశపతికి శుభాకాంక్షలు తెలిపారు. సహచర ఉద్యమకారుడికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమపేరుతో యువతికి మోసం..

**- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**

పాలకుర్తి, మార్చి 18 ప్రభాతవార్త :

ప్రేమించానని నమ్మబలికి పెళ్లి చేసుకుంటానని లొంగదీసుకుని గర్భవతీని చేసి అవసరం తీరాక మరో యువతిని వివాహం ఆడిన ఓ ప్రబుద్ధుడి నిర్వాకం శనివారం వెలుగులోకి వచ్చింది. ఈఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని శాతాపురం గ్రామానిక చెందిన లకావత్ వినోద్ జనగామలో డిగ్రీ చదువుతున్న సమయంలో లింగాల ఘణపురం మండలం చీటూరు గ్రామానికిచెందిన రీనాతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారిందని, పెళ్లి చేసుకుంటానని వినోద్ నమ్మించి గర్భవతిని చేశాడని, ఎన్నిమార్లు పెళ్లి విషయం అడిగినా సదరు యువకుడు వినోద్ మోసం చేశాడని గర్భవతి అయిన విషయం బయటకు తెలిస్తే తనకు ఇబ్బంది అవుతుందని గ్రహించిన యువకుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి గుట్టుచప్పుడు కాకుండా బాధిత యువతికి అబార్షన్ చేయించాడని, ఇటీవల ఆ యువకుడు మరో యువతిని వివాహం చేసుకున్నట్లు తెలిపారు. పెళ్లి విషయం ప్రేమికురాలికి తెలియడంతో వినోద్‌కు ఎన్నిమార్లు ఫోన్‌చేసినా స్పందించలేదని, చివరకు ఆ యువకుడు ఉడాయించినట్లు తెలిపారు. శనివారం శాతాపురం గ్రామానికి వచ్చిన యువతి ఆ యువకుడి ఇంటికి వెళ్లగా యువకుడి అక్క, బావ ఇద్దరు యువతిపై దాడికి పాల్పడ్డారని, స్థానికుల సహాయంతో పాలకుర్తి ఆస్పత్రికి తరలించారు. తనను మోసగించిన యువకుడిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసి విచారణ చేపడుతన్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## గురుకులాల్లో అప్లికేషన్ గడువు పొడగింపు

రాయపర్తి, మార్చి 18, ప్రభాతవార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ఎంట్రెన్స్ టెస్ట్ గడువు తేదిని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 20వ తేది వరకు పొడిగించినట్లు రాయపర్తి సోషల్ వెల్ఫేర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉమమహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రస్తుతం నాల్గవ చదువుతున్న విద్యార్థులు ఐదవ తరగతిలో ప్రవేశం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ టీఎస్ఆర్ఇఐఎస్. ఏఈ వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ అప్లే చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# అంద చిన్నారి ఆపరేషన్‌కు ఐదు లక్షల ఆర్థిక సాయం

**- నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే**

**- అంద చిన్నారిని ముద్దాడిన ఎమ్మెల్యే దంపతులు**

నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన కొమ్ము బాలరాజు అనే నిరుపేద కుటుంబంలో జన్మించిన చిన్నారికి పుట్టుకతోనే అందత్వం రావడంతో తన కూతురికి చికిత్స చేయించే ఒదుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో పలువురి సూచనల మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఈ సంఘటనపై కలువడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పెద్ది ఆ అంద చిన్నారి బాలికకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఐదు లక్షల రూపాయల చెక్కును బాధితురాలి తండ్రి కొమ్ము బాలరాజుకు శనివారం అందించారు. ఈ నేపథ్యంలో ఇటీవలే కొంత మంది బాధితులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తన కూతురికి ఉన్న సమస్యపై సామాజి మాధ్యమం ద్వారా ప్రచారం చేయగా కొంత మంది దాతలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు జెడిఫౌండేషన్ కన్వీనర్ కవితకు ఈ సమస్య ఆమె దృష్టికి రాగా ఆమె సైతం పెద్దమొత్తంలో ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసింది. శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా రాజు చెక్కును తీసుకుంటున్న తరుణంలో ఆ అంద చిన్నారిని ఎత్తుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆయన సతీమణి స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న దంపతులు మనస్ఫూర్తిగా ఆలింగనం చేసుకొని ముద్దాడటంతో పాటు ఆ చిన్నారి పావ



కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయానికి చొరవ చూపిన ఎమ్మెల్యేతో పాటు టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాములు, మోరె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ సుమన్, శంకర్, తిరుపతిలకు కొమ్ము రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

# పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే పనులు చేస్తాం

### మండల సభలో సర్పంచ్‌ల ఆగ్రహం

ఖానాపురం, మార్చి 18, ప్రభాతవార్త

గత 11 నెలల నుండి చేసిన పనులకు బిల్లులు రాక గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేక నానా ఇబ్బందులు పడుతున్నా కూడా బిల్లులు ఇవ్వడం లేదని ఇక నుండి పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే పనులు చేస్తామని మండల సర్పంచ్‌లు మండల సభలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మూడు నెలలకు ఒక సారి జరిగే మండల సభ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మండల వ్యవసాయాధి కారి నూనె శ్రీనివాస్ రైతుబంధు, రైతుబీమా వివరాలను చదివి వినిపించారు. పంటల ఆకరి వరకు యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్ యాకస్వామి మాట్లాడుతుండగా సర్పంచ్ బాలకిషన్ కాంట్రాక్టు ఉద్యోగులు విధులకు హాజరు కాకున్నా కూడా ఎందుకు విధుల నుండి తొలగించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై యాకస్వామి వివరణ ఇస్తూ ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని త్వరలోనే వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు. విధులు హాజరు కాకుండా ప్రజాప్రతినిధులపై లేని పోని నిందలు వేస్తున్న ఉద్యోగస్తులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇతో పాఖాల తైబంది చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందాలంటే వారానికి రెండు రోజులు విద్యుత్ సరఫరాను నిలిపి వేయాలని తీర్మానం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల సబ్సిడీ ఉందని లబ్దిదారులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ ఎఇ అన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మౌనిక మాట్లాడుతుండగా బుధరావుపేట సర్పంచ్ ప్రవీణ్ గత మండల



సభలో జనవరి బిల్లులు చెల్లిస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా రూపాయి నిధులు కూడా మంజూరి కాకుంటే ఎలా అని అసహనాన్ని వ్యక్తం చేశారు. వచ్చిన నిధులు అరకొర అంటే అందులో ఫ్రీజింగ్ పెట్టడం వల్ల సర్పంచ్‌ల ఇబ్బందులు వర్ణానాతీతంగా ఉన్నాయని అన్నారు. ఇలానే చేసినట్లయితే సర్పంచ్‌ల నుండి ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తాకుతుందని హెచ్చరించారు. మన ఊరు మనబడి పనులు చేయించి నిధులు ఇవ్వకుండా అప్పుల పాలు చేస్తున్నారని అన్నారు. ఏదేమైనా సర్పంచ్‌ల బిల్లులు చెల్లించాలని బిల్లులు అచ్చేవరకు అధికారులు పనులు అప్పచెప్పవద్దు అని సర్పంచ్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమనవాణితో పాటు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే



నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త

రూ.50 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందించారు.అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారింది.గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాంకుడోత్ స్వాతికి రూ.50 వేలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు తన క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే అందజేశారు.ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పెద్దికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ వార్డు మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఉగాది
## యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త



స్థానిక రెవిన్యూ కార్యాలయంలో శనివారం తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆచార్య ప్రభోదానందులచే రూపొందించిన శుభకృత్‌నామ త్రైత సిద్దాంత తెలుగు యుగాది క్యాలెండర్‌ను రూపొందించగా తహసీల్దార్ బన్సీలాల్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలుగు క్యాలెండర్ ఎన్నో విషయాలు పొందు పరచబడ్డాయన్నారు. జ్ఞానాన్ని అందించడమే కాక క్యాలెండర్ మార్గదర్శిగా ఉందన్నారు. హిందు సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే భగవద్గీతలో పొందుపరచబడిన ఎన్నో శ్లోకాల సారం భగవంతుడి జ్ఞానం అందుకోవడం సంతోషమన్నారు. ఈ క్యాలెండర్‌ను రూపొందించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంత ప్రభోద సేవా సమితి హిందు జ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఓంప్రకాష్ సభ్యులు నర్సింహరావు, విక్రమాచారి, సుధాకర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన జడ్పిఫ్లోర్‌లీడర్

నెక్కొండ, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడలో గుగులోతు జ్యోతి- అఖిల వివాహ వేడుకకు, అనంతరం అదే గ్రామానికి చెందిన మేకల ప్రవీణ్- అనూషల వివాహ వేడుకకు జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నతో పాటు ఎంపిపి జాటోతు రమేష నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూర



య్య, సంపత్‌రావు, సంతోష్‌రావు పాల్గొన్నారు.




## ఉప్పరపల్లి ఉపసర్పంచ్‌కు దొంతి పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామ ఉపసర్పంచ్ కాసాని రమేష్‌ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఉపసర్పంచ్ తల్లి కాసాని లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇదే గ్రామంలో సోమవారం మృతిచెందిన రెడ్డబోయిన ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భుక్యా గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు విజేందర్, అమీనాబాద్ గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మున్సిపల్ చైర్పర్సన్

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలో వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ కుమార్ అనారోగ్యం కారణంగా మరణించారు.శనివారం వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,నివాళులు అర్పించిన నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజిని కిషన్, పరకాల చైర్పర్సన్ అనిత రామకృష్ణ, పరకాల వైస్ చైర్మన్ రెగూరి విజయ్‌పాల్ రెడ్డి, వరంగల్ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, నర్సంపేట గ్రంథాలయ డైరెక్టర్ పుట్టపాక కుమార్ స్వామి, నర్సంపేట మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, 2వ వార్డు కౌన్సిలర్ రాజు యాదవ్, 6వ వార్డు కౌన్సిలర్ రామసాయం శ్రీదేవి సుధాకర్, 17వ వార్డు కౌన్సిలర్ గోల్యా నాయక్ మరియు పరకాల మున్సిపల్ కౌన్సిలర్ సంతాపం తెలియజేశారు.అనంతరం బొచ్చు వినయ్ కుమార్ అంత్యక్రియలో పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే పాఠశాల అభివృద్ధి

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త



కేవలం ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులందరి సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి అవుతాయని అకాడమిక్ మానిటరింగ్ అధికారి మాలోతు సారయ్య అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు మన ఊరు మనబడి క్రింద చేపట్టిన పనులు వంటి అనేక విషయాలపైన సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. తద్వారా వారిలో అభ్యాసన సామార్థ్యాం పెరుగుతుందన్నారు. రోజు వారి పనుల్లో ఉండి తల్లిదండ్రులు సమయం దొరికినప్పుడు విద్యార్థులతో గడపాలన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ దానికి తోడు తల్లిదండ్రుల సహకారం ఉండాలన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అందించే ల్యాబ్, క్రీడాసామాగ్రీ, మధ్యాహ్నభోజనంలో పోషకాహారం, పోటీ పరీక్షల సన్నద్దత వంటి అనేక అంశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

**-పసర సర్పంచ్ ముద్దబోయిన రాము**

గోవిందరావుపేట ప్రభాతవార్త:

పసర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇప్పుడున్న మౌలిక సదుపాయాలు కాకుండా మరిన్ని సౌకర్యాలు అవసరమైతే తాను కృషి చేసి కల్పిస్తానని సర్పంచ్ ముద్దబోయిన రాము అన్నారు. శనివారం పాఠశాలలో ప్రతినెల 3వ శనివారం పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహిఒచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా గ్రామ సర్పంచ్ ముద్దబోయిన రాము, ఎస్ఎంసీ చైర్మన్ గడ్డం పుష్పాలత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. ఈ



సమావేశంలో ఎఫ్ఏ-4 పరీక్షల మీద విద్యార్థుల ప్రగతి, పిల్లలు ఏవిధంగా చదువుతున్నారు. మరియు 2023 -24 విద్యార్థుల యూనిఫామ్ గురించి చర్చించారు. ఈ సమావేశంలో గ్రామసర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాలలో మౌళిక సదుపాయాలు అయిన త్రాగునీరు. మరుగుదొడ్లు, శానిటేషన్ ఇవే కాకుండా పాఠశాలకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తీరుస్తానని, అదే విధంగా పాఠశాలలోని ఓపెన్ జిమ్ పిల్లలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ గడ్డం పుష్పలత మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులు వారియొక్క పిల్లలు ఏవిధంగా చదువుతున్నారనేది ఎప్పటికపుడు పరక్షిస్తూ వాళ్ల ఇంటి దగ్గర చదువుకునే విధంగా వారి అభివృద్ధి లోపాలు పంచుకోవాలని, మొక్కై వంగనిది మ్రానై వంగదు అని అన్నారు.

# ఏటూర్‌నాగారం నుండి బీజాపూర్‌కు బస్సు సర్వీస్

**ఆర్టీసీ డిఎం సురేష్**

ఏటూర్‌నాగారం,మార్చి 18,ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం నుంచి బీజాపూర్‌కు టీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను శనివారం నుంచి పుణరుద్దరించినట్లు వరంగల్ టూ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బస్సు సర్వీస్ ఏటూర్‌నాగారం నుంచి ఉదయం 8.30 గంటల నుంచి బయలు దేరి వెంకటాపూర్, భూపాలపట్నం మీదుగా బీజాపూర్‌కు మధ్యాహ్నం 1.20 నిమిషాలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి 2. గంటలకు బీజాపూర్ నుండి బయలుదేరి భూపాలపట్నం, వెంకటాపూర్, ఏటూర్‌నాగారం మీదుగా రాత్రి 9.15 నిమిషాలకు హన్మకొండకు చేరుకుంటుందని తెలిపారు. ఏటూర్‌నాగారం కంట్రోలర్ చళ్ల శ్రీనివాస్, ప్రభాకర్,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిసిరోడ్లను ప్రారంబించిన జిల్లా మైనార్టీ సెల్ ఇంచార్జి ఎండి.ఖాజాపాషా



ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ పాలనలో గడపగడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నదని, చేతి కులవృత్తులకు చేయూతనందిస్తున్నదని, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ఆడబిడ్డల కండ్లల్లో ఆనందం నింపుతున్నదని, మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నదని జిల్లా మైనార్టీ సెల్ ఇంచార్జి ఎండి.ఖాజాపాషా గురుకులాలను ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిందని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పథకంతో భరోసా కల్పించిందని, రైతుబంధు పథకం అన్నదాతకు ఆత్మబంధువై నిలిచిందని, భీమా కర్షకుల్లో ధీమా పెంచిందని, దళితబంధుతో ఎస్సీల జీవితాలను మార్చేసిందిని ఖాజా పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య, చిప్ప అశోక్, జాడి బోజరావు, తుమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ చైర్మన్ రమణయ్యను పరామర్శించిన లక్ష్మి నారాయణ



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

తాడ్వాయిలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు పాల్పడి ఎన్ఆర్ఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్యను మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ సర్పంచ్ కుడుముల లక్ష్మినారాయణ పరామర్శించారు. వీరి వెంట మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, ఎండి.లతీఫ్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ బంధు ప్రవేశపెట్టి గౌడన్నలను ఆదుకోవాలి

**మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్**

ములుగు, మార్చి 18, ప్రభాతవార్త :



గౌడ కులస్థులకు రైతు బంధు మాదిరిగా గీత బంధు పథకం వరి ్తంపజేసి ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మో కు దెబ్బ రా ష్ట్ర ప్రధానకార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్, గౌడ జెఏసీ జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయకపు బిక్షపతి గౌడ్‌ను శనివారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం గౌడన్నలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్లు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా నాయకులు గొడిశాల రాజు గౌడ్‌న తోడేటి కుమార స్వామి గౌడ్, జేఏసి జిల్లా ఉపాధ్యక్షులు అంతటి రమేష్ గౌడ్, పులి ప్రకాశ్ గౌడ్, కక్కెర్ల రమేష్ గౌడ్, బాపు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన రాంపల్లి భాగ్యలక్ష్మి, కందుల రాజయ్యలు ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయి. రాంపల్లి భాగ్యలక్ష్మికి 20వేల రూపాయలు, కందుల రాజయ్యకు 40వేల రూపాయల చెక్కులు మంజూరు కాగా, జడ్పి చైర్మన్ ఆదేశాలతో ముత్తారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర ్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు, గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, వార్డు సభ్యులు వీరబోయిన రమేష , బిఆర్ఎస్ నాయకులు మధు తదితరులున్నారు.

# ములుగు వార్త

## ఏటూరునాగారం ఆత్మకమిటీ చైర్మన్ దుర్గం రమణయ్యకి రోడ్డు ప్రమాదం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:



ఏటూరునాగారం ఆత్మకమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య శనివారం ఉదయం తన వ్యవసాయ క్షేత్రంలో పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా కోతులు తన ద్విచక్ర వాహనానికి అడ్డు రావడంతో అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ హుటాహుటిన ఆరేపల్లిలోని ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయించి దగ్గరుండి చికిత్స చేయించారు. కాళ్లకు బలమైన గాయాలు, చేతులకు స్వల్ప గాయాలతో రమణయ్య ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందనీ వైద్యులు తెలిపారు. రమణయ్యని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న బాదం ప్రవీణ్, జిల్లా ఎంటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్‌రామ్‌నాయక్, ములుగు నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జ్ కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు శీలం మధు, యువజన విభాగం ములుగు మండల అధ్యక్షుడు బైకాని సాగర్ ఉన్నారు.

## తెలంగాణకు మెగా టెక్స్‌టైల్ పార్కు ప్రకటించడం హర్షనీయం

**-భాజపా జిల్లా కార్యదర్వి కర్ర సాంబశివరెడ్డి**

గోవిందరావుపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రానికి మెగా టెక్స్ టైల్ పార్కు మంజూరు చేయడం హర్షనీయమని తెలంగాణ చేనేత కార్మికుల పక్షాన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవదాలు తెలుపుతున్నట్లు భాజపా జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులకు అండగ నిలవాలని, కేంద్ర ప్రభుత్వం సూరత్, భీమండి, అహ్మదాబాద్ వలసలు పోకుండా ఉండేందుకు సొంత రాష్ట్రంలోనే పని చేసుకునే విధంగా పని కల్పించడానికి మెగా టెక్స్ టైల్ పార్క్‌ను మంజూరు చేసినట్లు అయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. కార్మికులకు చేనేత బీమా సౌకర్యం కూడా కల్పిస్తుందని అన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి, ఎస్ఐ పర్శురాం తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని మోహినికుంట గ్రామంలో సుమారు ఇరవై మూడు క్వింటాళ్ళ అక్రమంగా నిల్వ చేసిన ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకొని నిందితుడిని అదుపులోకి తీసుకుని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ పేదలకు అందవలసిన ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

## జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సమావేశంలో కలెక్టర్




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ డీసీపీ సీతారాం, సంబంధిత అధికారులు మెంబర్స్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు డాక్టర్ రాజమౌళి, టి.వెంకటస్వామి, సత్యనారాయన, రాగల్ల ఉపందరన తదితరులు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్స్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. జిల్లాలో వారికి సంబంధించిన భూ సమస్యలు, విద్యా, సమస్యలు ఎస్సీ ఎస్టీకేసుల నష్టపరిహారం విషయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాలలో మెనూప్రకారం భోజనాలు సిద్ధం చేయాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పిల్లలతో కలిసి భోజనం చేయాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సీట్లు పెంచుటకు ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం ప్రభుత్వానికి లేఖ రస్తామని అన్నారు. ప్రతీ మూడునెలలకు ఒకసారి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్ డే నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కోర్నెలియస్, పీపీ రమేష్, డీఈవో కె.రాము, డీసీవో కిరణ్‌కుమార్, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, రవిచందర్, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

## ఎస్పీ శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్ ప్రభాతవార్త**
క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసికోల్లాసానికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. శనివారం మహబూబాబాద్-తొర్రూరు సబ్‌డివిజన్ మహిళా సిబ్బందికి ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఖోఖో పోటీలో తొర్రూరు జట్టు విజయం సాదించగా, కబడ్డీ పోటీలో మహబూబాబాద్ జట్టు విజయం సాదించింది. విజయం సాదించిన ఇరుజట్లకు బహుమతులు అందజేసి ఎస్పీ మాట్లాడారు. క్రీడలు వ్యక్తిలోని నాయకత్వ లక్షణాలను తట్టిలేపడంతో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు మనలో దాగిఉన్న శక్తిసామర్థ్యాలను, పోరాటపటిమను వెలికితీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ఇంచార్జ్ డీఎస్పీ రమణబాబు, గేమ్స్ ఆర్గనైజర్ ఆర్.ఐ సురేష్, టౌన్ సీఐ సతీష్, రూరల్‌సిఐ రమేష్, ఆర్.ఐ నర్సయ్య, లాల్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయంకాదు వ్యవసాయంలోనూ...

## వ్యవసాయ క్షేత్రంలో మంత్రి

## పొలం గట్లపై నడుస్తూ పర్యవేక్షణ



**పర్వతగిరి, మార్చి 18, ప్రభాతవార్త**
ఆపన్నులను ఆదుకోవడంలోనే కాదు... ఇతరులకు సాయం చేయడంలోనే కాదు... వ్యవసాయం చేయడంలోనూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనకు తానే సాటి. నిత్యం ప్రజాసేవ అధికారిక కార్యక్రమాలు, అనేకానేక పనులు, రాజకీయ వ్యవహారాలు, సమీక్షలు, సమావేశాలు... ఇలా ఎప్పుడు బిజీగా గడిపే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఖాళీ సమయం దొరికితే చాలు తన వ్యవసాయ క్షేత్రానికి వెళుతుంటారు. అక్కడ వేసిన పంటలను చూసి తన్మయం చెందుతుంటారు. అప్పుడప్పుడు తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పంటలను పరిశీలించి పర్యవేక్షిస్తుంటారు. అలా వివిధ కార్యక్రమాలలో భాగంగా బిజీగా పర్వతగిరిలో గడిపిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరనఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం సాయంత్రం సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. పొలం గట్లపై నడుస్తూ తన వ్యవసాయ క్షేత్రాన్ని మొత్తం కలిగి తిరిగారు. పంటలను పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్న వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మంత్రి ఎర్రబెల్లి పొలం గట్లపై వేగంగా నడుస్తూ అందరిని ఆశ్చర్యపరిచారు.

# నూతన పోలీస్ స్టేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి.

**టేకుమట్ల మార్చి 18, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను పనులను త్వరగా పూర్తి చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి శనివారం సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ఈ నెలలో ప్రారంభత్సవం ఉన్నందున పోలీస్‌స్టేషన్ పరిధిలోని పనులన్ని సత్వరంగా పూర్తి చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు. స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని స్థానిక ఎస్సై చల్ల రాజును ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి అడ్డూరి రాములు, సిఐ వేణు చందర్, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి స్థానిక సర్పంచ్ పోలాల సరోత్తమ్‌రెడ్డి ఎంపిటిసి ఆది సునిత రఘు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వీరహనుమాన్ విజయ యాత్రను విజయ వంతం చేయాలి

## హిందూ బంధువులు విజయయాత్రలో పాల్గొనాలి

## బైక్‌ర్యాలీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన విశ్వహింధూ పరిషత్



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 18:**
విశ్వహిందూ పరిషత్, భజరంగ్ ధళ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వీరహనుమాన్ విజయ యాత్రను విజయ వంతం చేయాలని వరంగల్ మహానగర కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం రంగశాయి పేట మహంకాళి దేవాలయంలో బైక్‌ర్యాలీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 6ను నిర్వహించనున్న హనుమాన్ శోభాయాత్రకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హంధూ బందువులు అదిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. వరంగల్ రంగసాయిపేట మహంకాళి ఆలయ ప్రాంగణం నుండి ప్రారంభం అయ్యి హన్మకొండ శ్రీ హన్మద్గిరి పద్మాక్షి దేవాలయం వద్ద బైక్ ర్యాలీ ముగుస్తుందని అన్నారు. భైక్ ర్యాలీలో సమారు పదివేల మందితో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందని ప్రతి ఒక్క హిందువు పాల్గొనాలని తెలిపారు.


ఈ కార్యక్రమంలో విశ్వహింధూ పరిషత్ వరంగల్ మహానగర జిల్లా అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి, ఉపాధ్యాక్షులు వెలగందుల రాజు, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, ధర్మాచార్య సంపర్క ప్రముఖ గూడూరు రాకేశ్, సేవా ప్రముఖ ఎడెల్లి సంధీప్ రెడ్డి, బజరంగ్ ధళ్ సంహసం యోజక్ సుతారి సాయిరాం, పుప్పాల రాజు, వలస అశోక్, చిలువేరు రాజేందర్, కెశెట్టి జక్కుల ప్రమోద్, ముందాటి కోటేశ్వర్, మాడిశెట్టి ప్రవీణ్, బజ్జూరి మల్లేశం, మాచర్ల ధీన్‌దయాల్, మండల భూపాల్, గంద్రాతి కుమార్, శేర్ల కిశోర్, మండల పరుశ రాములు, ఆరే కార్తీక్, బక్కి రంజిత్, బక్కి సత్యనారాయణ, అడుల భరత్, కొట్టె వినయ్, శెంకేసి కిశోర్, శెంకేసి వేణు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాల చెరలో దళితుల భూములు



## చెరపెడుతున్న బడాబాబులు ఎవరు పట్టించుకొని సంబంధిత అధికారులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ నగరం 13వ డివిజన్ దేశాయిపేటలోని గతంలో ప్రభుత్వం ద్వారా సంక్రమించిన దళితుల భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతమవుతున్నాయని గత కొతకాలంగా బహిరంగంగానే వినిపిస్తున్నప్పటికి సంబంధిత అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు అనేక సందేహాలకు దారి తీస్తున్నాయి. కాగా దేశాయిపేటలోని చిన్న వడ్డెపెల్లి చెరువు ప్రాంత పరిధిలోని సర్వే నెంబర్ 308/2 గల ప్రభుత్వ హూమిని 2011లో తహాసీల్దార్ ఎమ్మెల్సీ మండల సర్వేయర్‌తో క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేయించారు. ఇట్టి సర్వే నివేదికలో 13 ఎకరాల 21 గుంటలు 308/2,3 సర్వే నెంబర్లలో ప్రభుత్వ హూమిని మాదిగ హక్కుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్‌కు అప్పటి ఐఏఎస్ అధికారి దళితులకు పట్టాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి నివేదించారు. అట్టి భూమిని 2016 జూన్ నెలలో ఐఏఎస్ అధికారికి జీవో నెంబర్ 58 ప్రకారం రెగ్యూలరైజేషన్ కొరకు దళితుల హక్కుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ అర్జీ పెట్టుకోగా 61, 308, 306/2, 3, 307 సర్వే నెంబర్లలో 487 దళితులకు చెందాలని దీనికి సమగ్ర సర్వే చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ప్రస్తుతం అట్టి భూములను కొందరు పెద్ద మనుషులు రాజకీయ అండదండలతో తప్పుడు సమాచారాన్ని పొందుపరచి సర్వే నెంబర్లు తారుమారు చేస్తున్నారని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ సర్వే నెంబర్‌లో గల భూమిని చర్మోద్యోగి ఇండస్ట్రీయల్ కోఆపరేటవ్ సొసైటి లిమిటెడ్ పేరు మీద ధరణిలో చేర్చడం జరిగిందని మాదిగ హక్కుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాడు. కాగా 308/2 సర్వే నెంబర్‌ను 308/1/2 గా మార్చారని చర్మ ఇండస్ట్రీయల్ వారికి అన్యాక్రాంతం చేస్తున్నారని స్థానికంగా ఆరోపణలు వినపడుతున్నాయి. ఈ విషయాలపై దళిత సంఘాలు సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం అనేక సందేహాలకు దారి తీస్తున్నాయి. ఈ విషయాలపై పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం గమనార్హం.


ధరణి | دھرنی | Dharani
Integrated Land Records Management System
Government of Telangana

Sri. K. Chandrashekar R
Hon'ble Chief Minister of Telangana

Land Details Search

Search By*
Survey No./ Sub-Division No. | Pattadar Passbook Number

District* | Mandal* | Village*

Survey No./ Sub-Division No. | Khata No.

Fetch | Reset

Land Details

| | | |
|---|---|---|
| District: Warangal | Mandal: Warangal | Village: Desaipeta |
| Khata Number: 1064 | Survey No./ Sub-Division No.: 308/1/2 | Pattadar Name |
| Father / Husband's Name | Caste Category | Gender: Unknown |
| Total Extent (Ac. Gts): 3.1000 | Nature of Land: G. Land / government land / government | Classification of Land: Metta/ Dry |
| Market value of Survey no.(in INR): 16516500 | Land Status: Not Signed - NALA - Part Sy.Nos. | Land Type: Agriculture Lands |

1 of 2

# కోర్టుకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేది మధ్యం షాపులే

## నోటిఫికేషన్ల లీకుతో నిరుధ్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారు

## కూతురు లిక్కర్ స్కాం కంటే విధ్యార్థుల జీవితాలు ముఖ్యం

## రాష్ట్రంలో నిరుధ్యోగ యువత ఉధ్యోగాలు లేక ఆగ్రహంతో ఉన్నారు

## కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 18:**
తెలంగాణ రాష్ట్రంలో కోర్టు మెట్లు ఎక్కకుండా నోటిఫికేషన్లు ఏవి రాలేవని ఒక్క మధ్యం షాపులు మాత్రమే విజయవంతంగా నడుస్తున్నాయని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 28వ డివిజన్‌లోని కాంగ్రెస్ ఒబిసి అర్బన్ అధ్యక్షులు మడిపెల్లి కృష్ణ, డివిజన్ అద్యక్షులు కురుమిల్ల సంపత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సిరిమల్ల చెన్నమల్లు ఆద్వర్యంలో బట్టబజార్, ఓల్డ్‌బీట్ బజార్, ధుర్గేశ్వర స్వామి టెంపుల్ వీధి, ఎల్లం బజార్, తదితర కాలనీల్లో హాత్‌సే హాత్ జోడో కొనసాంగింది. డివిన్ ప్రజలను కలుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలనుసుకుంటూ డివిజల్లో పాద యాత్రను నడిపించారు. టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానిక డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తొమ్మది సంవత్సరాల కాలంలో కోర్టు మెట్లు ఎక్కకుండా ఏ ఒక్క ఉధ్యోగ నోటిఫికేషన్ ఎంట్రాన్స్ ఎగ్జామ్స్‌లేవని ఒకే ఒక్క లిక్కర్ దందా ఎలాంటి ఆటంకం లేకుండా విజయవంతంగా నడిపిస్తున్నారని హెద్దేవ చేశారు. అవసరం అయితే కెసిఆర్ అనుంగ అనుచరులతో కేసులు వేయించిన సంధర్బాలు లేకపోలేదని ప్రజా సమస్యలు విధ్యార్థుల భవిష్యత్తు కంటే కెసిఆర్‌కు ధనార్జనే ముఖ్యంగా పాలన చేస్తున్నారని అన్నారు. కూతురు కవిత లిక్కర్ స్కాం కంటే రాష్ట్ర ప్రజలు విధ్యార్థుల భవిష్యత్తు ముఖ్యమని వారు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. వరంగల్ తూర్పులోని ప్రతి డివిజన్‌లో మోరీలు సరిగా లేక అవస్థలు పడుతున్న కాలనీలే ఎక్కువని నగరం నడిబొడ్డున ఉన్న 28వ డివిజన్‌లో వీధి లైట్లు లేక అంధాకారం రాజ్యం ఏలుతుందని డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్తంగా ఉందని మంచి నీటి సమస్య డివిజన్ వాసులను వెంటాడుతుందని అన్నారు. నిత్యం వాణిజ్య వ్యాపార వర్గాలు ఉండే కాలనీల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం ఎమ్మెల్యే చేతకాని తనం అన్నారు. తూర్పు ఎమ్మెల్యే కులసంఘాలు, వ్యాపార వాణిజ్య యూనియన్ల నడుమ చిచ్చులు పెట్టి రాజకీయం చేయాలని చూస్తున్నాడని అన్నారు. తూర్పు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార పార్టీ అక్రమాలకు దౌర్జన్యాలను గమనించాలని వచ్చే ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తేనే తూర్పులో శాంతియుత వాతావరణం నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కూచన రవిందర్, కురిమల్ల సంపత్ కొండా అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.




# చలో హైద్రాబాద్ దిగ్బందం కరపత్రం అవిష్కరణ



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 18:**
చలో హైద్రాబాద్ దిగ్బంద కార్యక్రమంపై కరపత్రం అవిష్కరణ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. శనివారం మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉఫాధ్యాక్షులు జన్ను ధినేశ్, జిల్లా ఇంచార్జి మంద రాజు ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మాట్ల వెంకట స్వామిలు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ చేస్వామని నమ్మబలికి ఇప్పుడు మోసం చేసిందని అన్నారు. వచ్చేనెల నాలుగున చలో హైద్రాబాద్ ధిగ్బందం కారక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ పాల్గొనాలని ఈనెల 27,28లలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి బిజెపికి గుణపాఠం చేప్పాల్సిన అంసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, రేణిగుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి మధుకర్, బొడ్డు శాంతి సాగర్, గుంత కళ్యాణ్, చిలుక రాజు, నాగిర్ల చందర్, శ్యాం సుందర్, తాళ్లపెల్లి అశోక్, బొల్లంపల్లి ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి

**హసనపర్తి ప్రభాతవార్త మార్చి 18:**
గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ వంగ పహాడ్ గ్రామంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ శనివారం భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులకు, అదే గ్రామంలో ఏర్పాటు చేసిన సాకేత రామాలయం ఆధ్వర్యంలో గోశాలను ప్రారంభించి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీలను మోసం చేసిన బిజెపి మూల్యం చెల్లించక తప్పదు

## ఎఫ్రిల్ 4న హైద్రాబాద్ దిగ్బంధం విజయవంతం చెయాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉఫాధ్యాక్షులు జన్ను ధినేశ్



**కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 18:**
ఎస్సీల వర్గీకరన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టకుండా కేంద్ర ప్రభత్వం మాదిగలను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉఫాధ్యాక్షులు జన్ను ధినేశ్ అన్నారు. మండల కేంద్రంలో మహాజన సోషలిష్టు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చలో హైద్రాబాద్ దిగ్బందం కరపత్రం అవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ చేస్వామని నమ్మబలికి ఇప్పుడు మోసం చేసిందని అన్నారు. వచ్చేనెల నాలుగున చలో హైద్రాబాద్ ధిగ్బందం కారక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ పాల్గొనాలని ఈనెల 27,28లలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి బిజెపికి గుణపాఠం చేప్పాల్సిన అంసరం ఉందని అన్నారు. బిజెపి అధికారంలోకి విచ్చన తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా 2014 ఎన్నికల సమయంలో ఇచ్చని ఎస్సీ వర్గీకరణ మరిచిందని ఇక బిజెపి పార్టీతో తాడో పేడో తేల్చుకోడానికే ఈ కార్యక్రమాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్, నద్దునూరి ప్రసాద్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు బొడ్డు శాంతి సాగర్, ధర్మాసాగర్ మండల కన్వీనర్ కొట్టే కళ్యాణ్, చిలుక రాజు, వేల్పుకొండ భద్రయ్య, ఈసంపెల్లి స్వామి, అంబటి భూమయ్య, ఎరుకల సంఘం జిల్లా నాయకులు దేవరాజ్ రమేశ్, శనిగరపు రాజు, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన



**హసనపర్తి ప్రభాతవార్త మార్చి 18:**
గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామం మసీద్ ప్రాంతంలోని కాలనీల్లో మున్సిపల్ జనరల్ ఫండ్స్ నిధులతో పది లక్షల రోడ్డు నిర్మాణ పనులకు స్థానికి కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతుబందు జిల్లా సమితి సభ్యులు సంగాల విక్టరీ బాబు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అటికం రవిందర్, డివిజన్ నాయకులు నాయకపు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు గడ్డం బాగ్యలక్ష్మి, గ్రామ శాఖ నాయకులు నాతి సమ్మయ్య, చింతల రమేశ్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గజాల గోవర్ధన్, దేశిని వీరస్వామి, ఉప్పు ప్రభాకర్, బూర రామకృష్ణ, ఉప్పు రమేశ్, చింతల రవి, చింతల కోటి,పాల్గొన్నారు.

# ఎవివి కళాశాలలో ప్లేస్‌మెంట్‌కు ఆశేశ స్పందన

## ఎవివి కళాశాల కరస్పాండెంట్ డా. చందా విజయ్‌కుమార్

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 17:**
వరంగల్ లోని ఎవివి కళాశాలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్‌కు ఆశేశ స్పందన వచ్చిందని ఎవివి కళాశాల కరస్పాండెంట్ డా.చందా విజయ్‌కుమార్ తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు వివిద రకాల ప్రముఖ కంపనీలు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాయని అన్నారు. ఈ జాబ్ మేళాకు విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారని ఇలాంటి మేళాను విధ్యార్తుల సధ్వినియోగం చేసుకున్నందకు అభినందనలు తెలిపారు. కంపెని భాధ్యులు శ్రీ నాగేశ్వర్‌రావు ప్లేస్‌మెంట్ విధానం ఉధ్యోగ భాధ్యతలు గురించి విధ్యార్థులకు వివరించారు, ఈ కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డా.బి.సంజీవరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.భుజెందర్ రెడ్డి, ప్లేస్‌మెంట్ అఫీసర్ డా.వేణుగోపాల్, ఎవో సధాలక్ష్మి తదితర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




# నిర్మాణ రంగాల కూలీలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

**మామునూర్ ప్రభాతవార్త మార్చి 18:**
భవణ నిర్మాణ రంగాలల్లో పని చేస్తున్న కార్మికులకు ఉచిత వైధ్య పరీక్షలు ప్రభత్వు వైధ్యులు శనివారం నిర్వహించారు. అందులో భాగంగా భవణ నిర్మాణ రంగాల హన్మకొండ జిల్లా కార్మికులకు ఉచిత వైధ్య సధుపాయాలు కల్పించారు. కార్మికులకు వైధ్యపరీక్షలు నిర్వహించిన వైధ్యబృంధంకు బిఎస్ఆర్‌కెఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మూల వీరనర్సింహులు, జిల్లా కార్యదర్శి నర్ర నరేంధర్, చిక్కుడు రాజు, మేరుగు రమేశ్, తదితరులు ఉన్నారు.



# బమ్మెరలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

పాలకుర్తి, మార్చి18 ప్రభాతవార్త : రైతులకు ఉచిత న్యాయసేవలు అందించడానికి అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను శనివారం మండలంలోని బమ్మెర గ్రామంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణ్యన్ వర్చువల్ మోడల్‌లో ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. జనగామ జిల్లా జడ్జి, జిల్లా న్యాయసేవల అథారిటీ చైర్మన్ బాల భాస్కర్, లీఫ్స్ సంస్థ అధ్యక్షులు భూమి సునీల్, జిల్లా న్యాయసేవల అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఆంజనేయులు, జూనియర్ సివిల్ జడ్జి పృథ్వీరాజ్, నల్సార్ రిజిస్ట్రార్ విద్యులతారెడ్డి, లీఫ్స్ సంస్థ సలహాదారు కరుణాకర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ నాగభూషణం



హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సంబంధిత సమస్యలపై ఉచిత న్యాయసలహాలు, న్యాయసహాయం అందించడం కోసం ఈ క్లినిక్ పనిచేస్తుందని, ఇలాంటి క్లినిక్‌ను ఏర్పాటు చేయడం దేశంలోనే ఇది మొదటిసారని అన్నారు. రైతులు ఎదుర్కొనే సమస్యలు ఎన్నో రైతుల మేలుకోసం ప్రభుత్వం పలు చట్టాలు చేసిందని, చట్టాలు తెలిసి ఉండి వాటిని వినియోగించుకోగలిగితేనే సమస్యలు అవగాహన పెరుగుతుందని అన్నారు. భూమి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు, నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వల్ల నష్టంవాటిల్లినప్పుడు మార్కెట్ మోసాలు జరిగినప్పుడు పంటల బీమా అందనప్పుడు ఇలా పలు సందర్భాలలో చట్టంతో రైతులకు అవసరం ఏర్పడుతుందని, సమస్యలపరిష్కారానికి అధికారులను ఆశ్రయించాల్సి వచ్చినప్పుడు కోర్టులకు వెళ్లాల్సి వచ్చినప్పుడు న్యాయ సేవలను పొందడం అవసరం అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి తగు న్యాయ సేవలు అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు,

# సర్పంచ్‌పై టోల్‌గేట్ సిబ్బంది దౌర్జన్యం



**మితిమీరుతున్న టోల్‌గేట్‌సిబ్బంది ఆగడాలు**

**దౌర్జన్యంపై సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు**

**పోలీసుల అదుపులో దాడికి పాల్పడిన నిందితులు**

రఘునాథపల్లి, మార్చి18 ప్రభాతవార్త : మండలంలోని ఖిలాషాపురం సర్పంచ్ అతని బంధువులపై శుక్రవారం రాత్రి టోల్‌గేట్ సిబ్బంది దౌర్జన్యానికి దిగిన సంఘటన కోమల్ల టోల్‌గేట్ వద్ద చోటుచేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి సర్పంచ్ ముప్పిడి శ్రీధర్‌గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఖిలాషాపురం గ్రామ సర్పంచ్ శ్రీధర్ వారి బంధువులతో కలిసి శుక్రవారం తన కారులో వ్యక్తిగత పనుల నిమిత్తం హన్మకొండకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కోమల్ల టోల్‌గేట్ వద్దకు చేరుకున్న క్రమంలో టోల్‌గేట్ సిబ్బంది టోల్ వసూలుకోసం అడగా శ్రీధర్ తనకు మంత్రి టోల్‌పాస్ ఉందని రెన్యువల్ కూడా ఈ మధ్యే చేయించడం జరిగిందని టోల్‌గేట్ సిబ్బందికి తెలుపడం జరిగిందన్నారు. ఐతే సిస్టమ్‌లో కనిపించడం లేదంటూ టోల్ కట్టాలి అంటూ దురుసుగా ప్రవర్తించడంతోపాటు టోల్‌గేట్ సిబ్బంది అంతా రాడ్లు, రాళ్ల చేతపట్టి దాడికి దిగినట్లు తెలిపారు. స్థానికులు గొడవను సద్దుమణిగేలా చేయడంతో సర్పంచ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో టోల్‌గేట్ సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. టోల్‌గేట్ సిబ్బంది వాహనదారులపై ఇలా పలుమార్లు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్షం పార్టీలు ఈ సంఘటనపై మండిపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు టోల్‌గేట్ వద్ద పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాగా, పోలీసులు టోల్‌గేట్ సిబ్బందిని పిలిచి విచారణ జరిపి అనంతరం దాడికి పాల్పడిన నిందితులైన రాజనీష్, శ్రవణ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రాజయ్య ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి18 ప్రభాతవార్త : మండలంలోని తానేధారపల్లి గ్రామంలో 8వ వార్డు సభ్యుడు మాచర్ల రాజు కుమారుడు మాచర్ల శ్రీరామ్ (16) బోన్ క్యాన్సర్‌తో శనివారం మృతిచెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శ్రీరామ్ మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందచేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీరామ్ తండ్రి రాజు కూడా లివర్ వ్యాధితో గత సంవత్సర కాలం నుంచి బాధపడుతూ మంచానికే పరిమితమై ఉన్నాడు. ఈ పరిస్థితిని చూసి చలించిపోయిన హృదయంతో ఎమ్మెల్యే రాజు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా అన్నివిధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాజు కుమార్తె ప్రస్తుతం ఇంటర్ చదువుతుంది. ఆమె చదువుల విషయంలో కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థిని ఉన్నత చదువులకు సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ చల్ల చందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు డప్పులు, టీషర్టుల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి18 ప్రభాతవార్త : మండలంలోని నమిలిగొండ గ్రామంలోని డప్పు కళాకారులకు పురుమని కొమురయ్య, మోటం ఉపేందర్ జ్ఞాపకార్థం వారి కుమారులు పురుమని ఐలోని, మోటం ప్రభాకర్‌లు 16డప్పులు, టీషర్టులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దానయగల ఉప్పలస్వామి, ఉపసర్పంచ్ రామచంద్రం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోల హరికృష్ణ, పురుమని వెంకన్న, గుంటిరాజు, జింక భిక్షపతి, గాదెరాజు, మోటం ప్రకాష్, కడమంచి శ్రీహరి, కళాకారులు గాదె కుమారస్వామి, గాదె శ్రీధర్, గాదెకుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## మందిరం నిర్మాణ ప్రచార రథం ప్రారంభం



కొడకండ్ల, మార్చి18 ప్రభాతవార్త : మండలంలోని పెద్దబాయి తండా గ్రామంలోని లాలునాయక్ తండానుంచి శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడి మందిరం నిర్మాణ ప్రచార రథంను ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్ర గాంధీనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సిందె రామోజీ, జీసీసీ మాజీ రాష్ట్ర చైర్మన్ గాంధీనాయక్, నియోజకవర్గ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడి గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షుడు రవిరాథోడ్ కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సూచనలతో, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గ లంబాడీలు అతీతంగా ఉన్నారని గుర్తించి దేశంలోనే రెండవ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడి గుడి ఉండాలని గిరిజనులకు ప్రత్యేకంగా ఫంక్షన్‌హాల్ నిర్మించాలని దాదాపు 10కోట్ల రూపాయలతో నిర్మించడంకోసం నిధులు కేటాయించి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గుడి నిర్మాణంకోసం ప్రతీ తండాలోని గిరిజనులు తమవంతు సహకారాలు అందించాలని రథం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు భూక్య శ్రీనునాయక్, మండల అధ్యక్షుడు గుగులోతు రాగ్యనాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య మంగ్యనాయక్, సర్పంచ్‌లు రమేష్,రాజ్‌నాయక్, విమల, సోమని, మహేష్, రమాదేవి, మోహన్, ఎంపీటీసీలు రామకోటి, యాదమ్మ, బ్యాంక్ డైరెక్టర్ పూల్‌సింగననాయకన, బాలాజీనాయక్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.




## పట్టణంలో కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడోయాత్ర



జనగామ టౌన్, మార్చి18 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 23, 21వ వార్డులలో హాత్ సే హాత్ జోడో యాత్రను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి రాహుల్‌గాంధీ పాదయాత్ర సందేశ కరపత్రాలను అందచేశారు. అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, 21వార్డు కాంటెస్ట్ అభ్యర్థి బోరెల్లి సిద్దులు, మహేశ్వరం శ్రీనివాస్, దేవర సత్తయ్య, పులిగిల్ల శివయాదవ్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం రాహుల్‌గాంధీ సుదీర్ఘ పాతయాత్ర సందేశాన్ని బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్నటువంటి మోసాలను రాహుల్‌గాంధీ సందేశాన్ని కరపత్రం రూపంలో వారు తెలియచేశారు. కార్యక్రమంలో 19వ వార్డు కాంటెస్ట్ అభ్యర్థి దోర్నాల వెంకటేశ్వర్లు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వేముల మల్లేశ్, జయ మల్లేశ్, కోకన్వీనర్ యండి.ఫయాజ్, సోదమేష్, రాఘవేంద్ర, మోటె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని కిరణ్‌కుమార్‌కు బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డు



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి18 ప్రభాతవార్త : ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్, మాక్స్ ముల్లర్ మార్గ్, లోధి రోడ్‌లో జరిగిన వేడుకలో హైదరాబాద్ నుంచి కిరణ్ ఫౌండేషన్ ఫౌండర్ స్టేషన్‌ఘన్‌పూర్ వాస్తవ్యులు బత్తిని కిరణ్‌కుమార్ బెస్ట్ పెర్ఫార్మర్ ఇన్ కన్స్యూమర్ రైట్స్ 2023కు ఎంపికయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫౌండేషన్ తరుపున చేస్తున్న సేవలకు, అలాగే కరోనా కష్టకాలంలో ఫౌండేషన్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలకు ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరిపిన వినియోగదారుల సేవా పలు సంస్థల ఎంపిక పోటీలో అర్హత సాధించానన్నారు. బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డును ఎన్‌సీఆర్‌సీ ఫౌండర్, చైర్మన్ ఎం.వి.ఎల్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అతిథి ప్రసన్నకుమార్ పట్నాన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గుండు సుదర్శన్, వంగిపురపు రవికుమార్, సైకాలజిస్ట్, మోటివేటర్ రాజ్‌కుమార్ ధారు, దీపా అంటిల్, నికిద బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి కళ్యాణం

చిల్పూర్, మార్చి18 ప్రభాతవార్త : శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూర్ గుట్టలో బుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంను అర్చకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణంలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ ఈవో ఎన్.వెంకట్రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సామిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాన దాతలు జి.వెంకటాద్రి, విజయలక్ష్మి, బెంగుళూరు వాస్తవ్యులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించ వద్దు

- ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్



**ముత్తారం, ప్రభాతవార్త.**

గ్రామ నర్సరీల్లో పెంచుతున్న మొక్క పెంపకంలో నిర్వహకులు నిర్లక్ష్యం వహించవద్దని ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ సూచించారు. ముత్తారం మండలం పోతారం గ్రామ నర్సరీని ఎంపిఓ భైరి వేణు మాధవ్‌తో కలిసి శనివారం ఆయన సందర్శించారు. మొక్కల వివరాలను నిర్వహకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదని, హరితహారానికల్లా మొక్కలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ నెత్తెట్ల మహేందర్ తదితరులున్నారు.

## మాజీహోం మంత్రి దేవేందర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన విక్రమ్‌గౌడ్



**కొడకండ్ల, మార్చి18 ప్రభాతవార్త :**

పూర్వ ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.దేవేందర్‌గౌడ్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొమ్మగాని విక్రమ్‌గౌడ్ తుక్కుగూడలోని ఆయన స్వగృహంలో కలిసి 70వ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కొడకండ్లలో చేనేత కార్మికులు తయారుచేసిన శాలువాతో ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు.


## పాఠశాలలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు



**జఫర్‌గడ్, మార్చి18 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రైమరీస్కూల్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల మరుగుదొడ్ల గురించి విద్యాకమిటీ చైర్మన్‌ను నిలదీశారు. దీంతో సమావేశం ఒక్కసారిగా రసాభసగా మారిపోయింది. చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలోని మరుగుదొడ్ల సమస్యను మండల అధికారులతోపాటు కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లుతానని, ఈసమస్య పరిష్కారం కోసం ఇప్పటికైనా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. పాఠశాల అభివృద్ధికోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లిల్లీమేరీ, తల్లిదండ్రులు తాల్లపల్లి రమేష్, మాచర్ల చందరన, రమేష్, కొండాలు, రఫీ, మల్లేశ్, అనిత, పూలమ్మ, బాలరాజ్యలక్ష్మీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతీ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ పంచాయతీ పరిధి అమరబాద గ్రామానికి చెందిన కీ॥శే పోలం సమ్మయ్య కీ॥శే మూలం నర్సమ్మల కుమార్తె పోలం లావణ్య విష్ణు వర్ధన్ వివాహం శుక్రవారం జరిగింది. కాటారం పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆ యువతీ వివాహానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, జనసేన నియోజక వర్గ నాయకుడు సట్ల సతీష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు మేరుగు రమేష్, వార్డు సభ్యులు సోమిడి శ్రీనివాస్, నాయకులు ఉయ్యాల కుమార్, పోతిరెడ్డి చంద్రయ్య, రంగు సతీష్, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పెగుడ శంకరమ్మ ఇంటిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకొని ఇంట్లోని సామాను కాలి బూడిద కాగా, కాటారం పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, వార్డు సభ్యుడు సోమిడి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మేరుగు రమేష్, ఉయ్యాల కుమార , పోతిపెద్ది చంద్రయ్య, సట్ల సతీష్ తదితరులున్నారు.

## పేదింటి యువతీ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ పంచాయతీ పరిధి అమరబాద గ్రామానికి చెందిన కీ॥శే పోలం సమ్మయ్య కీ॥శే మూలం నర్సమ్మల కుమార్తె పోలం లావణ్య విష్ణు వర్ధన్ వివాహం శుక్రవారం జరిగింది. కాటారం పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆ యువతీ వివాహానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, జనసేన నియోజక వర్గ నాయకుడు సట్ల సతీష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు మేరుగు రమేష్, వార్డు సభ్యులు సోమిడి శ్రీనివాస్, నాయకులు ఉయ్యాల కుమార్, పోతిరెడ్డి చంద్రయ్య, రంగు సతీష్, నాయకులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి

-పీసీసీ మాజీ కార్యదర్శి చేపూరి వినోద్



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి18 ప్రభాతవార్త :**

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీకి బాదనయత వహిస్తు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని టీపీసీసీ మాజీ కార్యదర్శి చేపూరి వినోద్ డిమాండ్ చేశారు. శనివారం వినోద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొన్నటిదాకా లిక్కర్‌స్కామ్ లీకేజీ నేడు టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీల పరంపర కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులు కష్టపడి చదివి పోటీ పరీక్షలకు సిద్ధమైతే కేసీఆర్ కుటుంబం మాత్రం విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుకోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగేంత వరకు విద్యార్థులు, రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, మంత్రులను ఉరికించి కొట్టాలని పిలుపునిచ్చారు. కల్వకుంట్ల కవితకు తప్ప రాష్ట్రంలోని ఆడబిడ్డలకు భద్రత కల్పించలేని అసమర్థత ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఘన్‌పూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ఏడు డుబల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు ఇల్లు ఇస్తామని చెప్పి వారి వద్దనుంచి డబ్బులు వసూలు చేసి దోబూచులాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. రేపో మాపో వాటికి సంబంధించిన పూరినత వివరాలు సేకరించి డబ్బులు తీసుకున్న వారిపై కాంగ్రెస్‌పార్టీ తరుపున చీటింగ్ కేసు పెడతామని వినోద్ హెచ్చరించారు. సమావేశంలో పీటర్ , సుదర్శనం, లోకవర్ధనం, థామస్, ఏలియా, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె,మట్టెలు అందించిన ముక్కెర



**జనగామ రూరల్, మార్చి18 ప్రభాతవార్త :**

జనగామ మండలంలోని సిద్దెంకి గ్రామానికిచెందిన జంగ యాదలక్ష్మీ-రాజయ్య దంపతులకు కుమార్తె సుహాసిని, అలాగే కొమ్ము భాగ్య -కీ.శే. కుమారస్వామి దంపతుల కుమార్తె తేజస్విని వివాహానికి గాను బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి పుస్తె, మట్టెలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండారి తిరుపతియాదవన, బీజెవైఎం జిల్లా నాయకులు జంగా రాజవెంకట నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు ముక్కస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు బోళ్ల సిద్దులు, వార్డుసభ్యులు ముస్త్యాల నరేష్, మండల కార్యదర్శి బీజ్జా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల మధు, నటరాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

## నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

భూపాలపల్లి, మార్చి18, (ప్రభాతవార్త

పేపర్ లీకేజీపై బీజేపీ చేపట్టిన ఆందోళన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. టీఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని బీజేపీ భూపాలపల్లి, మంథని నియోజక వర్గ ఇంచార్జీలు చందుపట్ల కీర్తిరెడ్డి, సునిల్‌రెడ్డి ఆద్వర్యంలో శనివారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి తదుపరి విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇంచార్జీలు కీర్తిరెడ్డి, సునిల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల పేపర్ లీక్ ఘటనపై సిట్టింగ్ జడ్జీతో విచారణ చేసి భాద్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఎంతో కష్టపడి చదివి పరీక్షలకు సిద్దం కాగా కొంత మంది పేపర్ లీక్ చేయటం వలన నిరుద్యోగుల పరిస్థితి ప్రశ్నార్ధకంగా



మారిందని అన్నారు. కొంత మంది స్వలాభం కోసం చేసిన పని వలన నిరుద్యోగులు రోడ్డున పడ్డారని, కూలీ పనిచేసుకునే కుటుంబాలు ఉద్యోగం కోసం అహర్నిషలు కష్టపడి చదివితే తాగుబోతు పాలనలో నిర్లక్ష్యం మూలంగా వారి ఆశలు అడియాసలుగా మారాయని అన్నారు. కొంత మంది బిఆర్ఎస్ నాయకుల కుట్రలతో పేపర్ లీక్ జరిగిందని ఆరోపించారు. పేపర్ లీక్ సంఘటనకు విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని, కేటిఆర్‌ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, నాయకులు ఆకుల శ్రీధర్, బట్టు రవి, ఉడుముల విజయారెడ్డి, రామక్రిష్ణ, గొర్రె శశి, పొలుసాని తిరుపతిరావు, దాసరి తిరుపతిరెడ్డి, సామల మదుసూదన్‌రెడ్డి, బుర్ర వెంకటేష్, మంద మహేష్, రఘునాద్‌రెడ్డి, వేణు, రాంరెడ్డి, భగవాన్, శ్రీనివాస్, కిషన్, కోరే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మున్సిపాలిటి టిపివోగా సునిల్‌కుమార్

భూపాలపల్లి, మార్చి18, (ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పెరుమాండ్ల సునిల్‌కుమార్‌ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్ విద్యాధర్ ఉత్తర్వులు జారీచేశారు. భూపాలపల్లి టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న పూజారి అవినాష్‌ను గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్‌కు డిప్యూటేషన్‌పై బదిలీ చేయగా ఆయన స్దానంలో సునిల్‌కుమార్‌ను బదిలీ చేశారు. కాగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా బదిలీపై వచ్చిన సునిల్‌కుమార్ కమీషనర్‌గా అదనపు భాద్యతలు చేపట్టనున్నారు.

## టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా కుమార్

భూపాలపల్లి, మార్చి18, (ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా ఆసుపత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఫిట్ సెక్రటరీగా కొండి కుమార్ ఎన్నికయ్యారు. ఏరియా ఆసుపత్రి ఉద్యోగుల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేస్తున్న కొండి కుమార్‌కు ఫిట్ సెక్రటరీగా నియమించగా స్టాఫ్ నర్స్ ఇంచార్జీగా రమణ, వార్డు బాయ్ ఇంచార్జీగా ఒరుగంటి రమేష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ నాయకులు ఏబూసీ ఆగయ్య, చల్ల జక్కిరెడ్డి, మండ సంపత్, జగత్‌రావు, మెతుకుపల్లి సమ్మిరెడ్డి, మిరుపాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన వారికి న్యాయం చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 (ప్రభాతవార్త :



గ్రూప్ వన్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన 25వేల మందికి న్యాయం చేయాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునారు శేషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేపర్ లీకేజీ ఆరోపణలతో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయడం వలన ఇప్పటికే మెయిన్స్‌కి ఎంపికైన 25వేల మంది ఆందోళన చెందుతున్నారు కాబట్టి ప్రభుత్వం గ్రూప్‌వన్ ప్రిలిమ్స్ పరీక్ష పత్రం లీకేజీపై సమగ్ర విచారణ జరిపి మెయిన్స్‌కి ఎంపికైన వారికి న్యాయం చేయాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. మొదట గ్రూప్ వన్‌పేపర్ లీక్ కాలేదని సిట్ చెప్పినా ప్రభుత్వం ఆ పరీక్షను కూడా రద్దు చేసింది కాబట్టి ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. పేపర్ లీక్‌లో వ్యక్తులతోపాటు టీఎస్‌పీఎస్సీ వ్యవస్థ చేతకాని తనం వలన కూడా విద్యార్థులకు, నిరుద్యోగులకు నష్టం జరిగిందన్నారు. ప్రశ్నపత్రాల తయారీలోతప్పులు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం, ఉద్యోగాల నియామకంలో అవినీతి ఆరోపణలు వస్తున్నా టీఎస్‌పీఎస్సీ చర్యలు చేపట్టకపోవడం టీఎస్‌పీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారడం వలన విద్యార్థులకు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

## వాహనం అదుపు తప్పి యువకుడు మృతి

పర్వతగిరి, మార్చి 18, (ప్రభాతవార్త



వాహనం అదుపు తప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చింత నెక్కొండ గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా జఫర్గడ్ మండలం తుమ్మడపల్లి గ్రామనికి చెందిన మాచర్ల సిద్దార్థ(22) అనే యువకుడు నెక్కొండ మండలం రెడ్లవాడలో ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వెళుతుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపు తప్పి చింతనెక్కొండ గ్రామ శివారులో పడి మృతి మృతిచెందారు.

## చింతనెక్కొండ పాఠశాలకు ఆటసామగ్రి పంపిణి

పర్వతగిరి, మార్చి 18, (ప్రభాతవార్త



మండలంలోని చింతనెక్కొండ పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన స్కూల్ డెవలప్మెంట్ ఫండ్ రావడంతో విద్యార్థులకు ఆటలు ఆడుకొనుటకు సంబంధించిన ఆట వస్తువులను కొనుగోలు చెయ్యగా సర్పంచ్ గటిక సుష్మ మహేష్ అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దబడి హెడ్‌మాస్టర్ రమేష్‌బాబు, చిన్నబడి చైర్మన్ గటిక మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ కామర్స్ విభాగంలో ముగిసిన జాతీయ సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 (ప్రభాతవార్త :



కాకతీయ విద్యాలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో జరిగింది. ముగింపు సభకు ముఖ్య అతిథిగా ప్రొ.జి.నరేష్‌రెడ్డి డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావిధానంలో టెక్నాలజీ పాత్రను క్షుణ్ణంగా వివరించారు. ప్రత్యక్షంగాను విధానంలో రకాల కోర్సులు నిర్వహించడం జరిగింది. స్వయం ఎన్‌పిటీఇఎల్ లాంటి వివిధ పద్ధతులను ఉపయోగించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిస్థితులకు అనుగుణంగా విద్యను పెంపొందించుకోవాలని అన్నారు. అన్నిరకాల కోర్సులను వాటి అర్హతలను పొందాలని, మేనేజ్మెంటును కొన్ని ఉదాహరణలు వారు వివరించారు. ఇంప్లికేషన్స్ ఆఫ్ ఎన్ఈటీ 2020 ఆన్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ ఇష్యూ ఛాలెంజర్స్ అనే అంశంపై ఈ యొక్క సదస్సు జరిగిందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అండ్ ఫ్రెండస్ పాల్ ప్రొ.వరలక్ష్మీ, ప్రొ.కె.రాజిరెడ్డి, డా.ప్రగతి,డా.సురేష్, డా.గిరిప్రసాద్, ప్రశాంత్, రీసెర్చ్ స్కాలర్స్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## మత్స్యకారులకు వృత్తి నైపుణ్యం పై పరీక్ష

టేకుమట్ల మార్చి 18, (ప్రభాతవార్త



మండలంలోని ఏడు గ్రామాలలో మత్స్యకారులకు వృత్తి నైపుణ్యం పై ఆ శాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. శనివారం మండలంలోని ఏంపేడు రామకృష్ణాపూర్ (టి) రామకృష్ణాపూర్ (వి) వెలిశాల పంగిడిపల్లి కుందనపల్లితో పాటు మొగుళ్ళపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామలలో 87 మంది మత్స్యకారులకు వృత్తి నైపుణ్యంత పరీక్షలు నిర్వహించినట్లు ఆ శాఖ జిల్లా అధికారి ఆర్ అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుస మల్లేశం బచ్చేసాక అధికారి పి శ్రీపతి మత్స్యశాఖ సిబ్బంది ఆయా మత్స్యశాఖల పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రాయపర్తి, మార్చి 18, (ప్రభాతవార్త

విద్యార్థులు ఆరోగ్యంపై వారి వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశానికి విధిగా తల్లిదండ్రులు అందరు హాజరుకావాలని రేపటి భవిష్యత్తు అంతా బాలబాలికలదేనన్నారు. పిల్లలు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఉమ్మడి బాధ్యత అని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు రావుల భాస్కరరావు గుగులోతు సునీత ప్రవీణ్‌రెడ్డి, వీవీ శర్మ, మారం రోజారాణి, మమత రోహిణిదేవి, సీఆర్పి స్వర్ణ, జూనియర్ అసిస్టెంట్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి,వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త

ఐకెపి వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని లేనియెడల నిరవధిక సమ్మె చేపడుతామని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలో మూడురోజుల టోకెన్ సమ్మెలో భాగంగా చివరిరోజు శనివారం ఐకెపిలతోపాటు గ్రామసమైక్య సభ్యులతో కలిసి సీపీయం కార్యాలయం నుండి ధర్నాచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం పొదుపుసంఘాల పుస్తకాల నిర్వహణకు కేటాయించబడిన



వివోఏలకు పనిబారం మోపుతూ వేతనాలు పెంచకుండా శ్రమదోపిడికి పాల్పడుతుందని విమర్శించారు. డ్వాక్రా మహిళలకు పావలవడ్డీలు, అభయహస్తం, శ్రీనిది పొదుపుల బ్యాంకు నుండి వడ్డీల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రభుత్వమే రూ.5లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వివోఏలకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, నేరుగా ఖాతాలోకి వేతనాన్ని జమచేయాలన్నారు. వివోఏల సమస్యలు పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని ఐకెపి,వివోఏలు అందరు కలిసి రావాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, వివోఏ జిల్లా నాయకురాలు కందుల శోభారాణి, చింత మౌనిక, నీలం కృష్ణవేణి, శ్రీలత, పవన్,లలిత, పురుషోత్తం, నెహ్రు, శ్రీనివాస్, హన్మంతు, అశోక్, రవీందర్, సకినాలతోపాటు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## చిరుదాన్యాలను ఉపయోగించాలి



మరిపెడ,ప్రభాతవార్త:

ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు తాముతీసుకునే ఆహారంలో చిరుదాన్యాలు ఉండేలా చూసుకోవాలని సర్పంచ్ అనూషవెంకన్న అన్నారు. శనివారం మండలంలోని ఎల్లెర్ల గ్రామంలో మానుకోట మహిళా శిశుమహోత్సవాలు, అంతర్జాతీయ చిరుదాన్యాలు-2023 సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నిరకాల చిరుదాన్యాలను ప్రదర్శించారు. చిన్నారులకు అన్నప్రసన, అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అనూషవెంకన్న మాట్లాడుతూ.. మనం తీసుకునే సమతుల్య ఆహారంతోపాటు చిరుదాన్యాలైన రాగులు, అరిసెలు, కొర్రలు ఉండేవిధంగా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారం అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాజీ కృష్ణ, వార్డుసభ్యులు లత, జీపి కార్యదర్శి ప్రియదర్శిని, అంగన్‌వాడీ టీచర్లు సుధ, రమణ, సుభద్ర, విజయ, ఉమ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి

బయ్యారం, ప్రభాతవార్త

ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. శనివారం సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక వీబీకే ఫంక్షన్‌హాల్లో జరిగిన బయ్యారం, గార్ల రెండు మండలాల కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామిలు అయిన బయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరి, ములుగులో గిరిజన యూనివర్సిటీతోపాటు పోడుభూములకు పట్టాలు ఇతర ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజాపోరు మహాపాదయాత్ర బయ్యారం నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూపాదయాత్ర సాగుతుందన్నారు. ఈ పాదయాత్ర బయ్యారం నుండి మహబూబాబాద్,



వరంగల్, ములుగు, జనగామ, భూపాలపల్లి, మీదుగా ముగిం పుగా హన్మకొండలో వేలాది మందితో బహిరంగ సభ పెట్టి ముగిస్తామని ఈ పాద యాత్రకు వేలాదిమందిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సభ్యు లు కట్టెబోయిన శ్రీనివాస్, గార్లవ ండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాదెండ్లపద్మ, పు సు లూరి రంగయ్య, నాగేశ్వర్‌రావు, గలిం గరెడ్డి, కృష్ణమూర్తి, మాగం లోకేష్, రాజు, గం గర బోయిన రాజు, వెంకటేష్, స్వామి, కాం తమ్మ, బైరోజు శ్రీనివాస్, జనార్దన్, శివ, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



డోర్నకల్,ప్రభాతవార్త

రైలుఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం డోర్నకల్ పట్టణంలో చోటుచేసుకుంది. జీఆర్పి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.. డోర్నకల్ పట్టణానికి చెందిన కాలా వినోద్‌జైన్(52) హైద్రాబాద్ నుండి మణుగూరు వైపు వెళ్తున్న మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలు నుండి దిగుతున్న క్రమంలో కాలుజారి రైలుకింద పడ్డాడు. గాయాలు అయి తీవ్రరక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతదేహాన్ని ఖమ్మం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పి ఎస్సై శ్రీకాంత్ వెల్లడించారు.


## పూజా స్టోర్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

టేకులపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన టేకులపల్లిలోని బోడు రోడ్డులో ఏర్పాటు చేసిన పూజా స్టోర్స్‌ను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శనివారం ప్రారంభించారు. టేకులపల్లికి చెందిన సీనియర్ పాత్రికేయుడు అన్నారపు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన సప్తగిరి పూజాస్టోర్స్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని ప్రజలకు అవసరమయ్యే పూజా సామాగ్రి తీసుకొని అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు, బానోత్ రామ, బానోత్ కిషన్, టేకులపల్లి సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.



## జగదాంబ మేరమ్మ యాడి విగ్రహ ప్రతిష్ఠ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం కొమ్ముగూడెం పంచాయతీ పరిధిలోని కోటి లింగాల క్రాస్‌రోడ్డులో సేవాలాల్ మహరాజ్ గుడి ఆవరణలో జగదాంబ మేరమ్మ యాడి విగ్రహ ప్రతిష్ఠ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజా నైవేద్యం కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.హాతీరాంనాయక్ పాల్గొని అమ్మవారి పూజా నైవేద్యం కార్యక్రమం చేసి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌చందనాయక్, ధర్మజాగారణ సేనా జిల్లా అధ్యక్షులు జర్పులు రాంచందర్‌నాయక్, అజ్మీర శ్రీనునాయక్, రాంజీనాయక్, నరేష్‌నాయక్, మంగీలాల్‌నాయక్, సురేష్, రాజు, బంజారాసాదువులు పాల్గొన్నారు.

## తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు నియోజకవర్గంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ అనుంధ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏపూరి బ్రహ్మం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా రైతులు అనేక రకాలుగా నష్టపోయినారని, పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా రైతులు నట్టేట మునిగారని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచన చేసి తడిసిన గింజకు తడిసిన మిరపుకు రేటు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

టేకులపల్లి,ప్రభాతవార్త:

మంగలితండాలో శ్రీ అంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ శనివారం శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఐక్య మత్యంలో గుడి నిర్మాణాన్ని పూర్తి చేయాలని తండా వాసులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాధ, పీఏసీఎస్ ఛైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, ఎంపీటీసీ బాలకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు వరప్రసాద్, బోడ బాలునాయక్, బానోత్ రామనాయక్, కిషన్, రవి, నాగేందర్, బర్మావత్ శివకృష్ణ, గుగులోత్ కృష్ణ, ఉండేటి బసవయ్య,సీఐ ఇంద్రాసేనరెడ్డి, ఎస్సై రమణారెడ్డి, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

## దైవచింతన కలిగి ఉండాలి

మహబూబాబాద్‌రూరల్,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని అప్పుడే నవసమాజం నిర్మితమ వుతుం దని సేవాలాల్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నా యక్ అన్నారు. శనివారం మల్యాల శివారు దామ్యతం డాలో బొడ్రాయి, ఆంజనేయ స్వామి ఆలయ భూమిపూజా కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామస్తులు బొడ్రాయి తల్లిని తప్పనిసరిగా నిర్మించుకోవాలని, అప్పుడే గ్రామంలోకి ఎటువంటి దుష్టశక్తులు రాకుండా కాపాడుతుందని అన్నారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్టాపనకు తనవంతుగా రూ.51వేల ఆర్థికసహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ మీరాదామునాయక్, ఎంపిటిసి, ఉపసర్పంచ్, సేవాలాల్‌సేన నాయకులు వెంకన్ననాయక్, మోతీలాల్, నందులాల్, రాంబాబు, సురేష్, బాలు, రాము, గణేష్, వెంకన్ననాయక్, మంగిలాల్‌నాయక్, చాంప్లనాయక్, తండావాసులు పాల్గొన్నారు.

# లైసెన్స్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించండి



తొర్రూరు రూరల్, మార్చి 18, ప్రభాతవార్త

దుకాణ లైసెన్స్ షీజులు, ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ తెలిపారు. శనివారం బిల్‌కలెక్టర్, వార్డు అఫీసర్‌లతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. తొర్రూరు పట్టణంలో ఉన్నటువంటి దుకాణ దారులు తమ లైసెన్స్ ఫీజులను మీసేవా కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదుచేసుకొవాలన్నారు. లేనిపక్షంలో దుకాణాలను సీజ్‌చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇంటి పన్నులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. బిల్‌కలెక్టర్‌లు ఇంటిముందుకు వచ్చినప్పుడు అతనికి సహకరించి మీ బిల్లులను ఆన్‌లైన్‌లో కట్టాలన్నారు. తమ లైసెన్స్ రెన్యూవల్ విషయంలో ఎమైనా ఇబ్బందులుంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇంటి పర్మిషన్ ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలన్నారు. ఫ్రంట్‌సైడ్ 1.5మీటర్స్ సెట్‌బ్యాక్, చుట్టూ కూడా 1మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలని సూచించారు.

## ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం : డాక్టర్ చైతన్య

దంతాలపల్లి, మార్చి 18, ప్రభాతవార్త



దంతాలపల్లి పిహెచ్‌సి పరిధిలోని గ్రామాలలో ఉన్న గర్భిణీలకు నిత్యం అందుబాటులో ఉంటామని వైద్యురాలు చైతన్య అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. పిహెచ్‌సికి వచ్చే రోగులతో పాటు గర్భిణీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి గర్భిణీ మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దంతాలపల్లి పిహెచ్‌సి పరిధిలో 12సబ్‌సెంటర్‌లు ఉన్నప్పటికీ మండలకేంద్రంలో ఉన్న పిహెచ్‌సిలో వైద్యులతోపాటు సిబ్బంది కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పెర్కొన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి శుభ్రత పాటించాలని తెలిపారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా రుయ్యాడి

### -మాజీ విజయ డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆధ్యాత్మిక కేంద్రంగా రుయ్యాడి గ్రామం అభివృద్ధి చెందుతుందని -మాజీ విజయ డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి అన్నారు. శనివారం తలమడుగు మండ లంలోని రుయ్యాడి గ్రామంలో రూ.5లక్షలతో గోక సుభాష్‌రెడ్డి సహకారంతో, గ్రామ యువకులు, భక్తుల సహకారంతో 12 పిట్‌ల శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజం య్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుయ్యాడి గ్రామంలో ప్రతి పండుగను కలిసికట్టుగా ఆనందో త్సవల మధ్య జరుపుకుం టారన్నారు. కాగా నూతనంగా నిర్మించిన హనుమాన్ విగ్రహం వద్ద రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతారెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్, గోపాలకృష్ణ పీఠాధిపతి యోగానంద సరస్వతీ, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

హాజీపూర్, ప్రభాతవార్త

హాజీపూర్ మండల కర్ణమామిడి ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.75,116/-విరాళంను మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సురేఖను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట రవి, బిసి సెల్ అధ్యక్షులు సాంభారి కుటుంబ రావు, నర్సింగరావు, గడ్డం వెంకటేష్, బొడ్డు రవి తదితరులు పాల్గొన్నారు.

## రామవరం నర్సరీ పరిశీలన

దంతాలపల్లి, ప్రభాతవార్త




మండలంలోని రామవరం గ్రామంలో నర్సరీని శనివారం ఎంపిడిఓ విజయలక్ష్మి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంలో గ్రామాల్లోని నర్సరీ కేంద్రాల్లో ప్రతి మొక్కను రక్షించేందుకు సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మొక్కలను గ్రామాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు తొడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో అక్సర్‌పాషా, కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## పిల్లల భవిష్యత్‌కు తల్లిదండ్రులు కృషిచేయాలి

తొర్రూరు రూరల్,మార్చి 18, ప్రభాతవార్త



పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల భాగస్వామ్యం, సహకారం కావాలని ఎంఈవో గుగులోతు రామునాయక్ అన్నారు. మండలంలోని నాంచారిమడూరు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్, కొమ్మనపల్లి తండా పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పిల్లల్లో అన్నిరకాల నైపుణ్యాలు అభివృద్ధి చెందాలంటే ప్రతిరోజుపాఠశాలకు పంపించాలని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలన్నారు. పిల్లల్లో విద్యాభివృద్ధి జరుగాలంటే పాఠశాల, విద్యార్థి, తల్లిదండ్రులు కలిస్తేనే సాధ్యమవుతుందన్నారు. వేసవికాలంలో చిన్నారులు బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.రఘునందన్‌రావు, యాకయ్య, ఉపాధ్యాయులు దామోదర్, రవీంద్రకుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంతో అనేక ప్రయోజనాలు

రామగిరి, మార్చి18, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే వ్యక్తిత్వ వికాసంను పెంపొందించుకోవాలని దీంతోనే అనేక ప్రయోజనాలు ఉంటాయని జెడ్పీటీసీ శారధ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం మండలంలోని బేగంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ సూచనలతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మోటివేషన్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగతుందన్నారు.

# తొర్రూరు వార్త

## మెను ప్రకారం పోషక ఆహారం అందించాలి

నెల్లికుదురు, మార్చి 18, ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భినీలు,బాలింతలకు మెను ప్రకారం పోషక ఆహారం అందించాలని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని సౌళ్ళతండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన మానుకోట శిశుమాస పోషక మహోత్సవ కార్యక్రమంలో బాగంగా చిరుదాన్యాల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై స్థానిక సర్పంచ్ మంగ్తాతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూఫర్‌వైజర్, అంగన్‌వాడీలు, గర్భినీలు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామికి భోనాలు

నెల్లికుదురు ( ఇనుగుర్తి), మార్చి 18, ప్రభాతవార్త



గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వర స్వామికి శనివారం మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన గౌడ కులస్తులు జెట్టి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి,భోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బైరు రాజు గౌడ్, బైరు వెంకటయ్య, పటేల్ కోంరయ్య, బైరు శ్రీనివాస్, గుర్రం వెంకన్న, బొలగాని యాకన్న, పెద్దగాని రాజు, బైరు నాగన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేస్తాం

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి స్కూల్‌కు సహకరిస్తునే సమాజహితమైన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేస్తామని సింగరేణి స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు తెలిపారు. శనివారం సిసిసి సింగరేణి పాఠశాలకు రెండు లక్షల విలువైన ఆల్కలైన్ వాటర్ ఫిల్టర్, లైబ్రరీ అల్మారాలు, లైబ్రరీ పుస్తకాలు, ప్రొజెక్టర్ రూం కంప్యూటర్, సౌండ్ సిస్టం, ప్రింటర్, స్మార్ట్ టివిలను శ్రీరాంపూర్ జియం బి. సంజీవ రెడ్డి సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాఠశాల వేదికగా చేస్తామని, పూర్వ ప్రస్తుత విద్యార్థులకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాడెంట్ త్యాగరాజన్, స్కూల్ ఇంచార్జి ఎచ్‌ఎం రాధాకృష్ణ మూర్తి, పూర్వ విద్యార్థులు వాణిశ్రీ, రాజారెడ్డి, జయలలిత, దొనికెన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాలతో అటవీ అధికారుల మంతనాలు

## దొరవారితిమ్మాపురం గ్రామ తరలింపుకు సహకరించాలి



గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

పూర్తి అటవీ ప్రాంతంలో ఉన్న మండలంలోని దొరవారితిమ్మాపురం గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించే పేరుతో అటవీ అధి కారులు చేస్తున్న కసరత్తులో మరో అడుగు ముందుకు వేసే ప్రయత్నం చేసారు. ఆ గ్రామస్తులను ఎలాగైనా ఒప్పించి వారికి పునరావాసం అందించడానికి ఆదివాసీ సంఘాల సహకారాన్ని కోరేందుకు నిర్ణయిం చారు. ఈమేరకు శనివారం స్థానిక అటవీ కార్యాలయంలో ఆదివాసీ సంఘాల నాయకులతో కోఆర్డినేషన్ మీటింగ్ చేపట్టారు. పూర్తి అటవీ ప్రాంతంలో కనీస సౌకర్యాలకు దూరంగా ఉన్న తిమ్మాపురం గ్రామాన్ని అక్కడి నుండి రోడ్డు సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతానికి తరలించి గ్రామస్తులకు పునరావాసం కల్పిస్తామని, గ్రామాన్ని ఖాళీ చేయాలని గత సంవత్సర కాలంగా అటవీ అధి కారులతో పాటు ఇతర శాఖల అధికారులు కూడా కోరుతున్న విశ యం తెలిసిందే. దీనిని మొదటి నుండి ఆ గ్రామానికి చెందిన మెజా రిటీ కుటుంబాలు వ్యతిరేకిస్తూ ససేమిరా అంటున్న విశయం కూడా తెలిసిందే. తిమ్మాపురం గ్రామాన్ని ఆ గ్రామ ఆదివాసీలు అభీష్టానికి వ్యతిరేకంగా తరలించే చర్యలు చేపట్టవద్దని ఇటీవల పలు రాజ కీయ, ప్రజాసంఘాల నాయకులు, ఆదివాసీ సంఘాల నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు మద్దతుగా నిలుస్తున్న క్రమంలో అధికారులు మరో చర్యకు శ్రీకారం చుట్టారు. గ్రామ తరలింపు విశ యంపై ఆదివాసీ సంఘాలతో మాట్లాడి వారి చేత గ్రామస్తులను ఒప్పించాలన్న లక్ష్యంతో ఆ దిశగా అడుగులు వేసారు. ఇందులో భాగ ంగా తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘాల నాయకులు వివరాలు సేకరించి వారితో సమా వేశం నిర్వహించేందుకు నిర్ణయించి వారికి ఆహ్వానం పలికారు. అటవీశాఖ, పోలీసు అధికారులు పిలుపు మేరకు శనివారం గూడూ రులో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆదివాసీ సంఘాల నాయకులతో డిఎఫ్ఓ రవికిరణ్, ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, ఎఫ్ఆర్వో సురేష్‌నాయక్, ఎస్ఐ సతీష్‌లు చర్చలు జరిపారు. పునరావాసానికి అన్ని రకాల చర్యలు తీసుకున్న తర్వాతనే గ్రామం ఖాళీ చేయ వచ్చని, అప్పటి వరకు గ్రామస్తులను ఎలాంటి ఒత్తిడి చేయబోమని వారు స్పష్టం చేసారు. గూడూరు-నర్సంపేట జాతీయ రహదారిపై మండలంలోని రాళ్లవాగు సమీపంలో లేదా మట్టెవాడ రహదారిలోని కొమురంభీంనగర్, ఊట్ల క్రాస్ రోడ్డు, కొంగరగిద్ద గ్రామాల సమీపంలో పునరావాసం కల్పించేందుకు సిద్దంగా ఉన్నామని. వీటిల్లో గ్రామస్తులు ఏ ప్రాంతాన్ని కోరుకుంటే అక్కడే పునరావాసం కల్పిస్తామని, వ్యవసాయభూములు అప్పగిస్తామని ఆదివాసీ సంఘాల నాయకులకు వివరించారు. అయితే తాము తిమ్మాపురం గ్రామ ఆదివాసీలతో మాట్లాడే ప్రయత్నం చేస్తామని, వారు అంగీకరిస్తే తప్ప తాము కూడా ఏమీ చేయలేమని ఆదివాసీ సంఘాల నాయకులు అధికారుల ముందు స్పష్టం చేసినట్లు తెలిసింది. అటవీశాఖ నుండి గ్రామస్తులకు పూర్తి భరోసా ఇస్తారని నమ్మకమేమిటని ప్రశ్నించినట్లు తెలిసింది. మొత్తానికి గ్రామాన్ని తరలించే విశయంలో అటవీ అధికారులు తమ పట్టు వదలని ప్రయత్నాల్ని కొనసాగిస్తునే ఉన్నారు. అటవీ కార్యాలయంలో శనివారం జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్‌లో తుడుందెబ్బ, ఎఎస్‌పి నాయకులు ఈసం సుధాకర్, వట్టం ఉపేందర్, పడిగె నాగేశ్వర్‌రావు, బొల్లి సారయ్య, కల్తి వీరస్వామి, ఈసం వెంకటేశ్వర్లు, తుర్పం నరేష్, దాట్ల నాగేశ్వర్‌రావు, సిద్దబోయిన భాస్కర్, ఆలూరి రాజు, కుంజ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిమిట్టలో ఘనంగా బొడ్రాయి పునఃప్రతిష్ట వేడుక





గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ట, ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా గ్రామంలో ప్రతిష్టాపన ఉత్సవాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన పూజలు, హోమాలు ఇతర క్రతువులు నిర్వహించిన అనంతరం శనివారం ఉదయం పురోహితులు నిర్ణయించిన ముహూర్తానికి బొడ్రాయి, ధ్వజస్థంభ ప్రతిష్ట పూర్తి చేసారు. గతంలో గ్రామంలో ఉన్న బొడ్రాయి అనుకూలంగా లేదని మరో ప్రాంతంలో బొడ్రాయి పునః ప్రతిష్టకు నిర్ణయించిన గ్రామస్తులు ఆదిశగా పనులకు ఉపక్రమించారు. ఇందుకొరకు కులాల వారీగా 12 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి నిర్వహణ ఖర్చులు సమకూర్చుకున్నారు. ప్రముఖుల నుండి విరాళాల రూపంలో కొంత మొత్తాన్ని సేకరించి వేడుక ఘనంగా నిర్వహించారు. పురోహితులు గుండోజు నాగార్జునాచార్యులు, పర్వతోజు నరేష్‌శాస్త్రిల నేతృత్వం లోని అర్చకుల బృందం ప్రతిష్టాపన ఉత్సవాలను వేదమంత్రాలతో నిర్వ హించారు. ప్రతిష్టాపన రోజు గ్రామంలో బలి చల్లిన సమయంలో గంటన్నర పాటు రహదారి దిగ్బంధనం చేసారు. దీని వల్ల ఆ సమయంలో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్‌లతో పాటు పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతి నిధులు ప్రతిష్టాపన వేడుకకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.

# వ్యాపారాల ద్వారా సొసైటీకి ఆదాయం



గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

గూడూరు పిఎసిఎస్ పరిధిలో రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా, ఎరువుల అమ్మకాల ద్వారా సొసైటీకి ఆదాయం సమకూర్చేందుకు కృషి చేయడం జరుగుతున్నదని చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. గూడూరులోని పిఎసిఎస్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మహాజన సభలో ఈ ఆర్థిక సంవత్సర లావాదేవీల గురించి ఆయన సభ్యులకు వివరించారు. మండలంలో ఏర్పాటు చేసిన 10 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో ధాన్యం ఖరీదు చేసి రూ.26.03 కోట్ల వ్యాపారం చేయడం జరిగిందని, దీని ద్వారా సంఘానికి రూ.36 లక్షలు కమీషన్ రూపంలో ఆదాయం సమకూరిందని తెలిపారు. అదే విధంగా పిఎసిఎస్ ద్వారా 41050 బస్తాల ఎరువులు విక్రయించి రూ.1.43 కోట్ల వ్యాపారం నిర్వహించడం జరిగిందని, దీని ద్వారా సంఘానికి రూ.2.61 లక్షల లాభం సమకూరిందని తెలిపారు. సంఘ పరిధిలోని 1375 మంది రైతులకు ఈ సంవత్సరం ఎల్‌టి, ఎస్ఏఒ కలిపి మొత్తం రూ.8.17 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. సంఘ అభివృద్దికి రైతులు సహకరించాలని చైర్మన్ కోరారు. ఇదిలా ఉండగా ముగింపు సమయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసింలు కూడా మహాజనసభకు హాజరయ్యారు. ఈ సభలో డైరెక్టర్లు గుండెబోయిన మల్లేష్, ఎస్‌కె యాకుబ్‌పాషా, తవ్వల జయపాల్, నలమాస యాకయ్య, కత్తి కృష్ణ, దొనిక యాకాంబ్రం, పిఎసిఎస్ సిబ్బంది రాజేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ప్రమీల కుటుంబ సభ్యులకు పరామర్శ

గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన మండలంలోని ఎర్రకుంటతండా శివారు సురేష్‌నగర్‌కు చెందిన జాటోత్ ప్రమీల కుటుంబ సభ్యులను పులువురు శనివారం పరామర్శించారు. ప్రమీల మృతదేహాన్ని హైదరాబాద్ నుండి శుక్రవారం రాత్రి సురేష్‌నగర్‌కు తరలించారు. కాగా శనివారం ఉదయం నుండి పలువురు ఆ గ్రామానికి వెళ్లి ప్రమీల మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రోదిస్తున్న తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రమీల మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూ.5వేల ఆర్థికసాయాన్ని వారికి అందజేసారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు ఉన్నారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మండల అధ్యక్షుడు కత్తి స్వామిలు కూడా ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రమీల మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి తమ సంతాపం ప్రకటించారు. ఇదిలా ఉండగా బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ కూడా బిజెపి నాయకులతో కలిసి ప్రమీల మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ధరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు



కేసముద్రం, మార్చి 18, ప్రభాతవార్త

సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకునే గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు ఇనుగుర్తి గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యను పటిష్టం చేసే దిశగా చర్యలు చేపడుతున్నదని, విద్యతో పాటు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నదని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలను ఉన్నతస్థాయికి చేర్చేందుకు గురుకులాలు పునాదులు వేస్తున్నాయని, గురుకులాల్లో చేరే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయలలిత కోరారు. ధరఖాస్తుల స్వీకరణ అనంతరం పోటీ పరీక్షలు నిర్వహించి మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణి



గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని గూడూరు, అయోధ్యా పురం, మచ్చర్ల ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపిపిఎస్ పాటిమీదితండా ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు అందజేసారు. ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో తన సామాజిక బాధ్యతగా వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈమేరకు శనివారం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయబృందం సమక్షంలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేసారు. ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా తన వంతు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గోపినాథ్ తెలిపారు.

# మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం

**భూపాలపల్లి, మార్చి18, ప్రభాతవార్త**

దేశంను విచ్ఛిన్నం చేస్తున్న మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కేంద్రంలో కొనసాగుతున్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన జన చైతన్య యాత్ర బహిరంగ సభకు పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, సీపీఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పోతినేని సుదర్శన్, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐఎం చేపట్టిన జన చైతన్య యాత్రకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ ఆస్తులు, పీఎస్‌యులను ప్రవేటీకరణ చేసేందుకు పెద్దఎత్తున కుట్ర చేస్తుందని, ఆస్తులను కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అమ్మటం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రవేటీకరణ చేసేందుకు సిద్ధపడుతుండగా రైల్వేలు, ఎల్‌ఐసి, విమానాలు, పలు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పగించుటకు రంగం సిద్ధం చేస్తుందని అన్నారు. కార్మికుల పక్షాన ఎంఎల్‌ఏగా తన దృష్టికి వచ్చిన సమస్యలను సీఎం కేసిఆర్, సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించటం జరిగిందని ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. అనంతరం సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మోడీ, అమిత్‌షాల నేతృత్వంలో కార్పోరేట్ కంపనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ, 23 కోట్ల మందిని పేదలుగా చేశారని, దేశమంటే అంబానీ, అదానీల సొత్తుగా మార్చేశారని, 2014 నుండి పెరుగుతున్న ధరల మూలంగా కార్పోరేట్లు వేలాది కోట్లను సంపాదించారని ఆరోపించారు. లక్షల కోట్ల నల్లధనంను తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షల చొప్పున ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన మోడీ గద్దె ఎక్కినాక తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, మనం వాడే ప్రతి వస్తువుపై జీఎస్టీని విధించి పేద మధ్య తరగతితో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా కొల్లగొడుతూ కార్పోరేట్ సంస్థలకు మాత్రం రాయితీలను కల్పించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు నిరుద్యోగంను పెంచారని ఆరోపించారు. ఏటా 200 పనిదినాలు రోజుకు రూ 600 కూలి ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందుకు విరుద్ధంగా ఉపాధి హామీ పథకంను ఎత్తివేయాలని ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టంను అమలు చేసేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తుందని, మోడీ విధానం వలన ఏటా 12,600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కనీస మద్దతుధర చట్టం అమలు చేయాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో హిందూయేతర మతాలపై దాడులు సాగిస్తున్నారని, దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, చివరికి న్యాయవ్యవస్థను సైతం తన పరిధిలోకి తీసుకురావాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. గవర్నర్ల వ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్ నాయకులతో నింపి రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, మత సామరస్యానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్‌లను నీరుగార్చేందుకు కేంద్రం పూనుకుంటుందని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్‌లను ఎస్సీ, ఎస్టీ, బీసీలు కోల్పోతున్నరని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు బీజేపీ పాలనకు చరమగీతం పాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. సీపీఐఎం పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర ఈనెల 29న ముగుస్తుందని, హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్‌కారత్ హాజరు కానున్నారని, అదే విధంగాయాత్రకు నాయకత్వం వహిస్తున్న పలువురు నాయకులు హాజరు అవుతారని వెల్లడించారు. ఈ ముగింపు సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు.

## బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

### పార్టీలన్ని ఏకతాటిపైకి రావాలి

### సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుదర్శన్, నాగయ్య, రంగారెడ్డి, వెంకటలక్ష్మి, సీతారాములు, భాస్కర్, జే వెంకటేష్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు కంపేటి రాజయ్య, వెలిశెట్టి రాజయ్య, దామెర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# కూతురుపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 18:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రికి తన కూతురుపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై లేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కార్యదర్శి అదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విరాళాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను దోచుకునే పనిలో ఉన్నాయని కెసిఆర్ దోచుకుని దాచుకుంటుంటే మోడి అదాని అంబానికి దోచి పెడుతున్నాడని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయం పూర్తిగా పక్కన పడేసిందని అన్నారు. గతంలోని 58. 59 జీవోల ప్రకారం క్రమబద్ధీకరించి ఇల్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్రూమ్స్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదానకార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొంగల రాంచద్రారెడ్డి, మంచాల రమ, అదరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



# మానవ మనుగడ కోసం మొక్కలు నాటాలి

### గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలి



**దుగ్గొండి, మార్చి 18, ప్రభాతవార్త**

మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాపాడుకోవాలని ఎన్ఐటి అధ్యాపకుల సలహాదారుడు శివకుమార్ అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో శనివారం వరంగల్ ఎన్ఐటి స్ప్రింగ్ ట్రీలో భాగంగా ఎన్ఎస్ఎస్ నిర్వహించారు. ముందుగా గ్రామంలో మొక్కలు నాటారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి వ్యక్తి పాటుపడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. విద్యార్థులకు పెన్నులు పరీక్ష ఫ్యాడ్లు, నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి కొంగర అరుణ రవి, రవికుమార్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**ఏటూర్‌నాగారం, మార్చి 18, ప్రభాతవార్త:**

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏటూర్‌నాగారం పరిధిలోని ఏజెన్సీ ఏరియా గిరిజన మండలాల్లో వైద్య మరియు ఆరోగ్య విభాగం జాతీయ ఆరోగ్య మిషన్ నందు మాతాశిశు ఆరోగ్య మరియు ఎపడమిక్ బృంధాల (మొబైల్ హెల్త్ టీమ్) నందు ఖాళీగా ఉన్న మూడు వైద్యాధికారి (సివిల్ అసిస్టెంట్ సర్జన్) పోస్టులను కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంఇ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పీవో అంకిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు మల్టీ జోన్ (కాళేశ్వరం, బాసర, రాజన్న ) జోన్ మరియు భద్రాద్రి జోన్‌లలో స్థానికత కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్హత ఎంబిబిఎస్ పట్ట భద్రులై ఉండి మెడికల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని ఉండాలని, వయస్సు 1-7-2023 నాటికి 44 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, ఒక సంవత్సరం కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులను తమ జీరాక్స్ సర్టిఫికెట్‌లను జత పరిచిని దరఖాస్తులను ఈనెల 25న సాయంత్రం 5. గంగలలోగా ఐటీడీఏ కార్యాలయంలోని జిల్లా ఉపవైద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవని తెలిపారు.

### ప్రమాదంలో పడిన గుండెకు

# సత్వర చికిత్స అవసరం

### సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

అనుకోకుండా ప్రమాదంలో పడిన గుండకు ప్రాథమిక చికిత్స ఎంతో అవసరమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం ప్రాణ రక్షణ ప్రక్రియ సీపీఆర్ కార్డియోఫల్మోనరీ రిసస్సిటేషన్‌పై వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అప్పటి వరకు ఆడుతూ పాడుతూ కళ్ల ముందే తిరిగే వారు, చూస్తుండగానే క్షణాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలను నేడు మనం ఎన్నో చూస్తున్నామన్నారు.

ఈ కార్డియాక్ అరెస్ట్ ద్వారా వ్యక్తులు క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదంలో పడిన గుండెకు సత్వర చికిత్స అత్యవసరం. గుండెపోటు వచ్చిందంటే... దవాఖానకు చేర్చి వైద్య చికిత్స అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అత్యంత కీకమైన కార్డియో పల్మనరీ రీససిటేషన్(సీపీఆర్) పైన ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్దన్నపేట శాసన సభ్యులు అరూరి రమేషన, మేయర్ గుండు సుధారాణి, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సీపీ ఏ.వి.రంగనాథ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, శ్రీవాత్స తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాల నిర్మాణానికి

# 4లక్షల విరాళం అందజేత

**ఖానాపురం, మార్చి 18, ప్రభాతవార్త**

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, రామాలయంల ఆలయాల నిర్మాణానికి భూక్య గోమిలి మాన్‌సింగ్ దంపతులు విగ్రహాల కొనుగోలుపై 4,21,116 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్‌రావుకు అందించినట్లు తెలిపారు.

అజనేయస్వామి గుడి, ద్వజస్థంబాల నిర్మాణం కోసం శంకుస్థాపన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పలువురు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శృతి పూర్ణచందర్, కరుణాకర్, దేవేందర్, సంపత్‌రావు, కుమారస్వామి, యాకస్వామి, ప్రవీణ్, వసంత రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.